www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

శుక్రవారం 2 మే 2025

సంపుటి :06 సంచిక : 332 , పేజీలు : 12 వెల:రూ.5/-

TELANGANA, ANDHRA PRADESH



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు మే 01:** ఆదిలాబాద్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ మున్సిపల్ అధికారులకు సూచించారు. గురువారం వార్డ్ ఆఫీసర్లతో మున్సిపల్ కార్యాలయ

2 లో..

## కెటిఆర్‌కు లండన్ ఆహ్వానం


- ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు



2 లో..

## బలగాల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా

పహల్గామ్ ఘటనపై వ్యాజ్యంపై సుప్రీం ఆగ్రహం



2 లో..

# కులగణనలో తెలంగాణ రోల్ మాడల్

- మా అనుభవాన్ని ఉపయోగించుకోండి
- మేం అనేక రకాలుగా కసరత్తు చేసి అనుభవం పొందాం
- రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదు
- రాష్ట్రం యూనిట్‌గా కులగణన చేపట్టాలి
- పలు రకాల కమిటీలు వేసి స్పష్టంగా ముందుకు వెళ్లాలి
- ఏడాది కాలపరిమితిలో గణనను పూర్తి చేయాలి
- మీడియా సమావేశంలో కేంద్రానికి సిఎం రేవంత్ సూచనలు



**హైదరాబాద్,మే1( వెలుతురు):** కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ మార్గనిర్దేశర ప్రకారం, తెలంగాణలో కుల గణనను సక్రమంగా నిర్వహించి, దేశానికి ఒక మోడల్‌గా నిలిపింది. గురువారం సిఎం మీడియాతో మాట్లాడారు. కేశవరావు, మధుయాష్కీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని యూనిట్‌గా కుల గణన చేయడం అత్యంత అవసరం అని చెప్పారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం, వర్గం ఉందని ఆయన వివరించారు. ఆయన చేసిన సర్వే 8 పేజీల ప్రశ్నావళి ద్వారా రూపొందించబడింది. ఈ సర్వేలో ప్రైవసీ యాక్ట్‌ను కూడా అనుసరించామని, 95 వేల మంది ఎన్యూమరేటర్లను నియమించి, సర్వే మానిటరింగ్ కోసం సూపర్ వైజర్లు నియమించామని తెలిపారు. సర్వేలో 3 శాతం మంది పాల్గొనకపోవడం వల్ల తిరిగి వారికి అవకాశం ఇచ్చామనీ, తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని

2 లో..



## విస్తృత స్థాయిలో ప్రజల్లోకి భూభారతి

- భూ భారతికి అనూహ్య స్పందన
- నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి
- 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి
- భూ సమస్యలపై 11, 630 దరఖాస్తుల స్వీకరణ
- ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతి
- 20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మార్పుకు నాంది భూ భారతి : మంత్రి పొంగులేటి

2 లో..

# ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్

- వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ
- హాజరైన చిత్రరంగ ప్రముఖులు



**ముంబయి,మే1( వెలుతురు):** భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్

2 లో..

## సమ్మె ఆలోచన విరమించుకోండి

- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది
- సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే
- గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం
- మేడే ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి

2 లో..



## ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం

- కేంద్రమంత్రి అమిత్ షా హెచ్చరిక



2 లో..

**న్యూఢిల్లీ,మే1( వెలుతురు):** ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టుకొని శిక్షిస్తామని వేటాడి వెంటాడి పట్టుకుంటామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రదాడిపై తొలిసారి షా స్పందించారు. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నామని అన్నారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. జమ్మూకాశ్మీర్,

## నేడు రాజ్‌భవన్‌కు కాంగ్రెస్ నేతలు

- బిసి బిల్లు ఆమోదించినందుకు గవర్నర్‌కు కృతజ్ఞతలు

**హైదరాబాద్,మే1( వెలుతురు):** రాజ్‌భవన్‌లో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు కలవనున్నారు. ఏప్రిల్ 8వ తేదీన బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభలో చేసిన బిల్లుకు ఆమోదం తెలపడంతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి కాంగ్రెస్ బీసీ నేతలు ధన్యవాదాలు తెలపనున్నారు. ఉదయం రాజ్ భవన్ తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు- మాజీ

2 లో..

## కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

- తెలంగానలోనూ తూతూత మంత్రంగా సర్వే
- ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే1( వెలుతురు):** బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు.

2 లో..

## రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తా

- మహిళలు కూడా అన్నిరంగాల్లో రాణించాలి
- యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి
- 175 నియోజకవర్గాల్లో చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు
- నెల్లూరు పర్యటనలో పలు అభివృద్ధి పనులకు బాబు ప్రారంభం



**నెల్లూరు,మే1( వెలుతురు):** రైతుల్ని పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలని, దీనిని సాధించేందుకు అండగా ఉంటామన్నారు. మహిళలు కూడా పరిశ్రమలు పెట్టి ఆదాయాన్ని ఆర్జించాలని, మహిళలను కూడా అన్ని విధాలా ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని అన్నారు. పారిశ్రామిక పార్కులలో పరిశ్రమలను తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదే అని, పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలని .. ఉద్యోగాలు

4 లో..

## కష్టపడితేనే పనివిలువ తెలుస్తుంది

- ప్రతి ఒక్కరూ కష్టపడే అవకాశం ఉండాలి
- యువత వ్యవసాయరంగంలో రాణించాలి
- ఉపాధి హామీ పథకం మనకు గొప్పవరం
- ఉపాధిశ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్







4 లో..

**అమరావతి,మే1( వెలుతురు):** ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తమ ప్రభుత్వంలో శ్రామికులకు గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పేదలు, శ్రామికుల కష్టాన్ని దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు. మేడే సందర్భంగా

## కూటమి పాలనలో విచ్చలవిడిగా స్కాములు

- స్కాంలు, మట్టి, మద్యం ప్రతిదీ మాఫియానే
- వచ్చే ప్రభుత్వంలో కార్యకర్తలకు న్యాయం చేస్తా
- స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీలో వైఎస్ జగన్

**అమరావతిన్యూఢిల్లీ,మే1( వెలుతురు):** వైసిపి ప్రభుత్వ హయాంలో కార్యకర్తలకు అనుకున్న మేరన్యాయం చేయలేకపోయామని, జగన్ 2.0లో అందరికీ పెద్దపీట వేస్తామని మాజీ సిఎం, వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులతో గురువారం తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో విచ్చలవిడిగా స్కాములు జరుగుతున్నాయని తెలిపారు. ఇసుక, మట్టి,

2 లో..



## రాహుల్ గాంధీ ముందుచూపున్ననేత

- కులగణన డిమాండ్‌తో రాహల్ సత్తా తేలింది
- మోడీకి ఈ ఐడియా ముందే ఎందుకు రాలే
- కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్,మే1( వెలుతురు):** రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల



2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## కెటిఆర్‌కు లండన్ ఆహ్వానం

**హైదరాబాద్,మే1 ( వెలుతురు):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు- ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠ్ తెలిపారు. కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు- భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటు-ందని సిద్ధార్థ్ సేఠ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీ-ఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీ-ఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చా-టొ-చ్చని సిద్ధార్థ్ సేఠ్ తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

## బలగాల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా

**న్యూఢిల్లీ,మే1( వెలుతురు):**

వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది చాలా క్లిష్ట సమయం. ఉగ్రవాదంపై పోరులో ప్రతి పౌరుడు చేతులు కలపాలి. ఇలాంటి పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు కాస్త బాధ్యతతో వ్యవహరించండి. అందులో సున్నితత్వాన్ని అర్థం చేసుకోండి. ఇలాంటి చర్యలతో మన బలగాల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయాలను కుంటున్నారా? మీక్కూడా దేశంపై బాధ్యత ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దని ధర్మాసనం సూచించింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ముష్కరులు జరిపిన పాశవిక దాడితో యావత్ దేశం ఉలిక్కి పడింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడాలని దేశమంతా ఒక్కటైంది. ఈ నేపథ్యంలో పహల్గాం దాడి పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయాలను కుంటున్నారా అని కోర్టు పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి అంశాలను న్యాయ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించొద్దని, ఉగ్రవాద ఘటనల విచారణకు జడ్జీలు నిపుణులు కారని ధర్మాసనం వెల్లడించింది. అయితే, ఇతర రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థుల భద్రత కోసమే తాను ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేసినట్లు- పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. విద్యార్థుల కోసమే అయితే హైకోర్టులకు వెళ్లొచ్చని తెలిపింది. కోర్టు సూచనలతో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో ఓ కశ్మీరీ సహా 26 మంది ప్రాణలు కోల్పోయారు. ఈ దాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి గట్టిగా బదులిస్తామని భారత్ స్పష్టంగా చెప్పింది.

## కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు' అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండింగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీనీ కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్ కు రాజ్యంగ బద్ధంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చేయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు. కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కమిషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ధి జరగాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. దేశ హితం కోసమేనన్నారు. న్యాయ స్థానాలకు తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.. మేం చేసే కులగణనలో మతం ప్రాతిపదికన ఏ మతాలను బీసీల్లో చేర్చేది లేదు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.

## నేడు రాజ్‌భవన్‌కు కాంగ్రెస్ నేతలు

ఎంపీలు వి.హనుమంతరావు, కేశవరావు ,మధుయాష్కి గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, దండే విఠల్, విజయశాంతి, నారాయణ, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వాకటి శ్రీహరి, మక్కన సింగ్ రాజ్ ఠాకూర్, ఈర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు ఉన్నారు.

## కూటమి పాలనలో విచ్చలవిడిగా స్కాములు

మద్యం ప్రతిదీ మాఫియా నడుస్తోందని విమర్శించారు. ఊరిలో ఎక్కడ చూసినా బెల్టు షాపులే దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దోపిడీ చేస్తున్నారని వివరించారు. రాష్ట్రమంతా దోచుకో, పంచుకో తినుకో అనే పద్దతి నడుస్తోందని, అడ్డగోలుగా భూ దోపిడీ సాగుతోందని పేర్కొన్నారు. రూపాయికి ఇడ్లీ రాకపోయినా ఎకరం భూమి మాత్రం ఇస్తున్నారని విమర్శించారు. ఊరుపేరులేని కంపెనీలకు భూములు దారధత్తం చేస్తున్నారని, మొబిలైజేషన్ అడ్వాన్సులు పేరిట దోచుకుంటు-న్నారని వివరించారు. చంద్రబాబుకు ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెబుతారని విమర్శించారు. ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు చూపించిన తెగువ అమోఘమని, నిబద్ధతతో నిలబడ్డారని పేర్కొన్నారు. విశ్వసనీయ రాజకీయాలు అంటే వైసిపి ప్రజాప్రతినిధులను చూసి చంద్రబాబు నేర్చుకోవాలన్నారు. రాష్ట్రం రాక్షస పాలనలో ఉందని, దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఓడినా ప్రజల గుండెల్లో ఉన్నామని తెలిపారు. వైసిపి కార్యకర్తలు ప్రజల వద్దకు కాలర్ ఎగరేసుకుని వెళ్లగలరని, టిడిపి శ్రేణులు వెళ్లే పరిస్థితి లేదని పేర్కొన్నారు. జగన్ హయాంలో ప్రతి ఇంట్లోకి నాలుగు వేళు వెళ్లేవని, చంద్రబాబు వారి కంచాన్ని లాగేసుకున్నారని వివరించారు. కార్యకర్తలు పడుతున్న కష్టాలను చూశానని, వారివద్దకే జగన్ పాలన ఉంటు-ందని పేర్కొన్నారు.

# కులగణనలో తెలంగాణ రోల్ మాడల్

ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి మోడీకి రేవంత్ రెడ్డి సలహా ఇస్తూ...కేబినెట్ మంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌ను రూపొందించండని ఆయన పేర్కొన్నారు. అలాగే, కుల గణనను సమాజానికి ఎక్స్-రే లాంటిదిగా భావించారు, దీనికి సంబంధించిన ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారు. మేము 57 ప్రశ్నలు 8 పేజీల ప్రశ్నావళిలో రూపొందించాం. ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉంచాము. కేవలం ఆయా కులాల పర్సంటేజ్ మాత్రమే ఇచ్చామని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం దీనికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కుల గణనకు ముందు వచ్చిన కేంద్రానికి అభినందనలు తెలిపారు. జనగణనతో పాటు- కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు.

కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ-

ఏర్పాటు- చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ- వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. అలాగే ఈ వ్యవహారమంతా ఏడాదిలోగా పూర్తి చేయించాలన్నారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు- చెప్పారు. మంత్రుల కమిటీ- ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని.. కుల గణన విధివిధానాలు బయట పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ బలహీన వర్గాల తరపున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాము కులగణనపై దేశానికి మార్గదర్శకంగా నిలిచామని స్పష్టం చేశారు. దేశంలోని అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయని, కులగణన చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించాయని అన్నారు. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

# విస్తృత స్థాయిలో ప్రజల్లోకి భూభారతి

**హైదరాబాద్ వెలుతురు మే 01:**

తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా గత నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఏమాత్రం ఆటంకం కలగకుండా ఉండేలా పైలట్‌గా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్, ములుగు జిల్లా వెంకటాపూర్ నాలుగు మండలాల్లో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతిరోజు ఒక మండలంలో రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఈ రెండు సదస్సుల్లో కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని ఆదేశించింది. ఇందుకోసం మండల స్థాయిలో తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో రెండు బృందాలను ఏర్పాటు చేసింది.

ఈ భూభారతి చట్టం రైతులకు అర్థమయ్యే విధంగా చట్టాన్ని అమలు చేసే అధికారులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించింది. భూభారతి చట్టంలో కీలక పాత్ర వహించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక సవాల్‌గా తీసుకొని విస్తృత స్థాయిలో జిల్లాల్లో పర్యటించి రోజుకు రెండు, మూడు అవగాహనా సదస్సులలో స్వయంగా పాల్గొన్నారు. ఏప్రిల్ 17వ తేదీనుంచి 30వ తేదీవరకు దాదాపు 20 జిల్లాల్లో సుమారు 45 సదస్సులలో పాల్గొన్నారు. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో ఏప్రిల్ 17 వ తేదీ నుంచి 30వ తేదీవరకు రెవెన్యూ సదస్సులను పూర్తిచేశారు. ఈ సదస్సుల్లో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే మరోవైపు ఆయా మండలాల్లో భూసమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేశారు. ఒక ప్రత్యేక ఫార్మాట్ లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సుకు ముందు రోజే ప్రజలకు అందించారు.

లింగంపేటలో 3,702, వెంకటాపూర్‌లో 3,969, మద్దూర్‌లో 1,341, నేలకొండపల్లిలో 2,618 మొత్తం 11, 630 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా పీపీబీకి సంబంధించి 3,446, సాదాబైనామాలపై 2,796 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులన్నింటిని ఏరోజుకు ఆరోజు కంప్యూటర్ లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఈ సదస్సుల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ మినహా 605 మండలాలకు గాను 555 మండలాలలో బుధవారం నాటికి సదస్సులు పూర్తి అయ్యాయి.

వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జూన్ 2వ తేదీ నాటికి ఆ నాలుగు మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మరోవైపు హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలాన్నిపైలట్ గా తీసుకొని 28 మండలాల్లో పూర్తిస్థాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

మార్పుకు నాంది : మంత్రి పొంగులేటి

"గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం విప్లవాత్మక మార్పుకు నాంది పలకబోతోంది. నూటికి నూరు శాతం ప్రజలే కేంద్ర బిందువుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఈ చట్టం ఉంది. ఈచట్టానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో తమ భూ సమస్యలు ఈ భూభారతి చట్టంతో పరిష్కారమవుతాయనే నమ్మకం, విశ్వాసాన్ని రైతులు వ్యక్తం చేశారు. ధరణితో వారు అనుభవించిన కష్టాలను, బాధలను వ్యక్తం చేశారు. ధరణి తో వారు ఎదుర్కొన్న సమస్యలను చెప్తుంటే వారు పడ్డ కష్టం కళ్ళముందే కనిపించింది. రైతుల భూ సమస్యలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించడానికి అధికార యంత్రాంగాన్ని సంసిద్ధం చేశాం. ఇకనుండి రైతులు ఏ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ కార్యాలయంలోనే వాళ్ళ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు పరిష్కరించే విధానం నిరంతరం కొనసాగుతుంది. ఈ పైలట్ నాలుగు మండలాలలో కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలు మినహా అన్ని సమస్యలను జూన్ 2వ తేదీ నాటికి పరిష్కరిస్తాం. ఆ నాలుగు పైలట్ మండలాల మాదిరిగానే ఈ నెల 5వ తేది నుంచి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలంలో పూర్తి స్థాయిలో భూ భారతిని అమలు చేస్తున్నాం.

చట్టం తీసుకువస్తే సరిపోదు, ఆ చట్టం పూర్తి స్థాయిలో అమలు జరిగినప్పుడే రైతులకు నిజమైన న్యాయం లభిస్తుంది. ఆ దిశగా మా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

# సమ్మె ఆలోచన విరమించుకోండి

**హైదరాబాద్,మే1( వెలుతురు):**

ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన ముడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## రాహుల్ గాంధీ ముందుచూపున్ననేత

గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్లు సంకలు గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుంది.. మోడీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కులగణనలో లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోడీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోడీ ఎందుకు ఎదురు చూశాడని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోడీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశాడు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి పడేశాడన్నారు. రేవంత్ కూడా అదృష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెళ్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు.. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.. కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోడీ చెప్పాలన్నారు. కిషన్ రెడ్డికి ఇష్టం లేదు కదా అని వదిలేస్తారా..?.. ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం.. ముస్లింలు భారత దేశ పౌరులు కదా..? అని ప్రశ్నించారు. దేశంలో పుట్టిన హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు అంతా భారత దేశ బిడ్డలే కదా అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్

ఎంట్లంల్గ÷న్మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటు-లు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టు-కుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి

సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల పథకంపై చర్చించారు. పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల అందేవిధంగా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనర్హులు ఉంటే వారిని తొలగించి అర్హులను ఎంపిక చేయాలని ఆదేశించారు.

## ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం

పహల్గామ్‌లోని బైసరన్ లోయలో చోటుచేసుకున్న ఉగ్రదాడిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తొలిసారి స్పందించారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని అంతం చేస్తామని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పడం ఖాయం. ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టు-కొని శిక్షిస్తాం. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నాం. దాడి చేసి విజయం సాధించామని అనుకుంటే అది పొరపాటే. ఇది మోదీ సర్కార్. మోదీ సర్కార్ ఎవరినీ వదిలి పెట్టదు. వెంటాడి వెంటాడి అంతం చేస్తుంది. పహల్గామ్‌లో అమాయకుల చావులకు కారణమైన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని అన్నారు.

## నేడు ఉదయం 10:30 గంటలకు రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కలవనున్న తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు

- **మంత్రి పొన్నం ప్రభాకర్, మహేష్ కుమార్ గౌడ్, కేశవరావు , మధుయాష్కి**

**హైదరాబాద్ వెలుతురు మే 01:**
నేడు ఉదయం 10:30 గంటలకు రాజ్ భవన్ లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కలవనున్న తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు ఏప్రిల్ 8 న గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపడంతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కి ధన్యవాదాలు తెలపనున్న తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు.. ఉదయం రాజ్ భవన్ వెళ్లనున్న తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతల్లో మాజీ ఎంపీలు వి.హనుమంతరావు , అంజన్ కుమార్ యాదవ్ , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య , దండే విఠల్ ,విజయశాంతి, నారాయణ,ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్,బీర్ల ఐలయ్య ఎమ్మెల్యేలు దానం నాగేందర్ ,వాకటి శ్రీహరి, మక్కన సింగ్ రాజ్ ఠాకూర్, ఈర్లపల్లి శంకర్,ప్రకాష్ గౌడ్ , కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు.

## ఈనెల 7వ తేదీ నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు మే 01:**
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానానికి ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో ఈనెల 7వ తేదీ నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేయబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత నెల 10వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేశామని 30వ తేదీ నాటికి 22 కార్యాలయాల్లో సగటున 866 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. గురువారం నాడు సచివాలయంలోని తమ కార్యాలయంలో స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ విభాగంపై సుదీర్ఘంగా మంత్రిగారు సమీక్షించారు.

రెండవ దశలో రంగారెడ్డి జిల్లాలోని ఫరూక్ నగర్ , షాద్‌నగర్, మహేశ్వరం, వనస్థలిపురం, షేర్ లింగంపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్, ఘట్‌కేసర్, నారపల్లి, మల్కాజ్‌గిరి, జనగాం, ఘన్‌పూర్, నర్సంపేట, బీబీనగర్, అదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల,పెద్దపల్లి, కల్వకుర్తి , వనపర్తి, గద్వాల్, గజ్వేల్ మెదక్ జిల్లాలో సిద్దిపేట అర్బన్ & రూరల్, రంగారెడ్డి వరంగల్ హైదరాబాద్, హైదరాబాద్ సౌత్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లలో అమలు చేస్తామని తెలిపారు.

22 కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానంలో వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను అధికారులను అడిగి తెలుసుకున్నారు స్లాట్ బుకింగ్ విధానం అమలు అవుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి పోస్ట్ కార్డుద్వారా అభిప్రాయాలను సేకరించగా 94 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని అధికారులు మంత్రికి ఈసందర్భంగా వివరించారు. పోస్టు కార్డులో ఉన్న ఫోన్ నెంబర్‌తో చంపాపేట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విష్ణుగౌడ్ అనే వ్యక్తితో మంత్రిగారు స్వయంగా ఫోన్‌లో మాట్లాడి స్పందన తెలుసుకున్నారు. స్లాట్ బుకింగ్‌కు అవసరమైన ఇంటర్నెట్ స్పీడ్‌ను పెంచుకోవాలని సూచించారు.

వచ్చే నెల 3వ వారం నాటికి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత వేగవంతం చేయడానికి ఆధార్ –ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని వీలైనంత త్వరితగతిన అమలులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.

అభినందనలు – కృతజ్ఞతలు

స్లాట్‌బుకింగ్ విధానం విజయవంతం కావడంలో అధికారుల పాత్ర ప్రశంసనీయం. ఇందుకు కృషి చేసిన అధికారులందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పనిచేసి స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ మంచిపేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా అధికారులు ఏ పనిచేసినా ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించడమే లక్ష్యంగా ఉండాలని అభిలషించారు.

ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, సిసిఎల్ఎ సెక్రటరీ మకరంద్, మీసేవ డైరెక్టర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

- **వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం**
- **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**మహబూబ్‌నగర్,మే1( వెలుతురు):**



ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు. ఎస్–ఎల్‌బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీ–ఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు మరో రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# రాహుల్ గాంధీకి ధన్యవాదాలు

- **రాహుల్ గాంధీ గారి ఒత్తిడికి తలొగ్గి కులగణనకు కేంద్రం అనుమతించడం స్వాగతిస్తున్నాం**
- **రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేత పాలగాని వెంకటేష్ గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు మే 01:**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారి డిమాండ్ కు తలొగ్గి కులగణన చేసేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషకరం దేశంలో 90 శాతం ఉన్న పేద వర్గాలకు వనరుల్లో, సంపదలో వాటా దక్కాలన్న రాహుల్ గాంధీ గారి బలమైన డిమాండ్ తో కులగణన చేపట్టి, వారి జనాభాకు తగ్గట్టుగా వాటా పంచాలన్న ఆయన న్యాయమైన డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదు.అయితే కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా కుల గణన చేపట్టి, న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు లభించాల్సిన వాటాను అందించాల్సిన అవసరం ఉన్నది.రాహుల్ గాంధీ గారి ఆలోచనల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్ లాగా భావించి సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ఇప్పటికే కులగణన చేపట్టడం జరిగింది. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చేందుకు అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. దాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నాం. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. 50% రిజర్వేషన్ల పరిమితిని బద్దలు కొట్టే సమయం ఆసన్నమైంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో దక్కాల్సిన వాటా కోసం కుల గణన చేపట్టి రిజర్వేషన్లు పెంచాల్సిన అవశ్యకత ఏర్పడింది. రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని రిజర్వేషన్లు అమలు చేయాలి.దేశాన్ని ఎక్స్ రే తీయాలని, దేశంలో



ఎవరెంత ఉన్నారో తేల్చాలని.. కేంద్ర ప్రభుత్వంపై శ్రీ రాహుల్ గాంధీ గారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒత్తిడితో కేంద్రం దిగివచ్చి కులగణన కు ఓకే చెప్పింది. ఇక మునుముందు కూడా దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు జనాభాకు తగ్గట్టుగా దక్కాల్సిన వాటా పై కాంగ్రెస్ పార్టీ నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుంది అని తెలియజేస్తున్నాము. రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకుని అమలు చేయాలి . కుల గణన సొంత గుప్పిట్లో పెట్టుకోకుండా జనాభా ప్రాతిపదికన సంపద పంచాలి. కేసీఆర్ లాగా గణన చేసి బహిర్గతం చేయకుండా ఉండొద్దు . తెలంగాణ అనే పదమే కెసిఆర్ తన పార్టీ నుంచి తీసేసాడు. అందుకే తన పార్టీ పేరు బిఆర్ఎస్ గా మార్చుకున్నాడు. తెలంగాణ పదం తీసేసిన దుర్మార్గుడు కేసీఆర్ కు తెలంగాణ తో పనేముంది అని వెంకటేష్ గౌడ్ అన్నారు.

# కులగణన మోడీ ప్రభుత్వ పనితీరు, చిత్తశుద్ధికి నిదర్శనం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు...

**హైదరాబాద్ వెలుతురు మే 01:**
ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేబినెట్ కమిటీ ఆన్ పొలిటికల్ అఫైర్స్, రాబోయే జనగణనలో కులాల గణనను కూడా చేరాలని ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందనీ, ఇది మోదీ ప్రభుత్వ పనితీరుకు , చిత్తశుద్ధికి సమాజ , దేశ హితాల పట్ల ఉన్న నిబద్ధతను చూపిస్తుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. కులగణనపై కాసం వెంకటేశ్వర్లు ఇంకా ఏమన్నారంటే...

గతంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్ ప్రవేశపెట్టి సమాజంలో ఏ వర్గానికి ఇబ్బంది కలగకుండా న్యాయంచేసినట్లాగానే, ఇప్పు డు కూడామోదీ ప్రభుత్వం సమగ్రగ అభివృది పట్ల కట్టుబాటుగా ఉందని ఇది చాటి చెబుతుంది .

స్వాతంత్రం అనంతరం జరిగిన అన్ని జనగణనలలో కూడా కాంగ్రెస్ పార్టీ కుల గణనకు ఎప్పుడూ వ్యతిరేకం. స్వాతంత్ర అనంతరం తొలిసారి నిజమైన జనగణన తో



పాటు కుల గణన కూడా జరుగుతంది. ఈ చారిత్రక నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి మోదీ కి అభినందనలు ధన్యవాదాలు..

2010లో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ లోక్ సభలో కుల గణనపై చర్చకు ఒప్పు కొని, కేబినెట్ గ్రూపు ఏర్పాటు చేశారు. అయితే అందులో భాగంగా హోం శాఖ మంత్రి చిదంబరం 2011 జనగణనలో కుల గణన చేయరాదని వ్యతిరేకంగా వ్యాఖ్యానించారు.

అంతేకకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన పేరుతో కేవలం ఒక సర్వే (SECC) మాత్రమే చేపట్టి. దానికి రూ. 4893.60 కోట్లు ఖర్చు చేసినప్పటికీ, 8.19 కోట్ల తప్పు ల కారణంగా డేటా ప్రచురించలేదు.

కాంగ్రెస్ , I.N.D.I. అలియన్స్ భాగస్వాములు కుల గణనను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటూ వచ్చారు .

భారత రాజ్యాంగంలోని 246వ అధికరణం ప్రకారం జనగణన కేంద్ర పరిధిలోని విషయం. ఇది రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్లో యూనియన్ లిస్టులో 69వ అంశంగా పేర్కొ నబడంది.

కొన్ని రాష్ట్రాలు కులాలపై సర్వే నిర్వహించాయి.. కొన్ని సక్రమంగా చేశాయి కానీ మరికొన్ని రాజకీయ దురుద్దేశాలతో పారదర్శకత లేకుండా చేశారు. ఇవి సమాజంలో అనేకసందేహాలకు దారితీశాయి.

సమాజంలోని ఐక్యతను భంగం చేయకుండా, పూర్తి పారదర్శకంగా కులగణనను జనగణనలో భాగంగా నిర్వహించడంఅవసరం.

గతంలో పేదలకు 10 శాతం రిజర్వేషన్ అమలులోనూ సమాజంలో ఎలాంటి ఉద్రిక్తలు రాలేదు.

బీజేపీ ఎప్పుడూ కుల గణనకు వ్యతిరేకంగా ఉండలేదు. బీహార్ లో జరిగన కులగణనకు బీజేపీ మద్దతుగా నిలిచింది. హెూంమంత్రి అమిత్ షా కూడా ఈ విషయాన్ని పలు సందర్భాల్లో స్పష్టంగా చెప్పారు.

2024 సెప్టెంబర్ 18న జనగణనపై మాట్లాడనప్పుడు అమిత్ షా ప్రభుత్వం తన అధికరికంగా ప్రకటించే సమయానికి ప్రకటిస్తుందని అన్నారు.

కాంగ్రెస్, ఆర్జెడి , ఇతర I.N.D.I. పార్టీల ప్రభుత్వాలు ఎప్పుడూ కుల గణన చేయలేదు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే నిర్వహించినప్పటికీ ఇప్పటికీ ఫలితాలను వెల్లడించలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వం కులాలపై చేసిన సర్వేలు శాస్త్రీయ పద్ధతుల ప్రకారం కాకపోవడం వల్ల ఆ డేటా పై విశ్వాసం పెట్టలేము.

కుల గణన నిజంగా సాధ్యమయ్యే ది కేవలం జనగణన ద్వారా మాత్రమే.

2011 తర్వాత 2021లో జరగాల్సిన జనగణన కరోనా కారణంగా జరగలేదు. ఇప్పు డు ఇది తిరిగి జరుగుతుంది. దీనిలో కుల గణన కూడా జరుగుతుంది.

భారతదేశంలో చివరి సారిగా 1931లో కుల గణన జరిగింది. 1941లో డేటా సేకరించిన ప్రచురించలేదు. కానీ 1951 నుంచి 2011 వరకు జరిగన ప్రతి జనగణనలో మాత్రమే ఎస్సీ , ఎస్టీ గణంకలే ఇవ్వబడ్డాయి. ఓబీసీలు మరియు ఇతర కులాలగణన జరగలేదు.

# ఎస్సీ వర్గీకరణ ఫలితాలను యువత అందిపుచ్చుకోవాలి

- **త్వరలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయబోతున్నాం.**
- **ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను యువత అందిపుచ్చుకోవాలి**
- **మంత్రి దామోదర్ రాజనర్సింహ యూనివర్సిటీ విద్యార్థులకు దిశా నిర్దేశం**
- **యూనివర్సిటీలలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చిన విద్యార్థి నాయకులు**
- **సమస్యల పరిష్కారానికి సీఎం దృష్టికి తీసుకెళ్తానని.. సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**హైదరాబాద్ వెలుతురు మే 01:**
రాష్ట్రం లోని వివిధ యూనివర్సిటీల నుండి వచ్చిన విద్యార్థి నాయకులతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఎస్సీ వర్గీకరణ, భూభారతి, కుల గణన లతో పాటు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు, యూనివర్సిటీలలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై హైదరాబాదులోని తన అధికారిక నివాసంలో చర్చించారు.

సుదీర్ఘ పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్రంలో విద్యార్థి నాయకులు సామాన్యులకు అర్థమయ్యేలా



అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణ ఫలితాలను ఆయా వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చైతన్యవంతులను చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలలోని మహిళలు తమ సాధికారత సాధించుకునేలా ముందుకు రావాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ యూనివర్సిటీ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

త్వరలో రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాల నోటిఫికేషన్లను విడుదల చేయబోతున్నామన్నారు. యూనివర్సిటీల లోని SC , ST, BC విద్యార్థులందరూ ఉద్యోగాలు సాధించేందుకు సన్నద్ధం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పై అవగాహన పెంచుకోవాలని, అలాగే విస్తృత ప్రచారానికి విద్యార్థి నాయకులు కృషి చేయాలని మంత్రి సూచించారు. వివిధ యూనివర్సిటీలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి విద్యార్థి సంఘాల నాయకులు తెచ్చారు. సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి దామోదర్ రాజనర్సింహ హామీ ఇచ్చారు.

రాష్ట్రం లో నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం ను సామాన్య ప్రజలకు చేరువయ్యేలా ప్రజా ప్రభుత్వం గణనీయమైన చర్యలకు శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే, రాష్ట్రంలో రైతుల మేలు కోసం భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు. రైతులకు భూమిపై ఉన్న తమ హక్కులను సులువుగా తెలుసుకునేలా చట్టంలో మార్పులను తెచ్చామన్నారు. పారదర్శకంగా భూ భారతి చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోతున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహ విద్యార్థులకు భూభారతి చట్టంపై మంత్రి అవగాహన కల్పించారు.

విద్యార్థులు తమ తమ యూనివర్సిటీలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు చేరేలా విద్యార్థి నాయకులు కృషి చేయాలనీ మంత్రి కోరారు.

ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు జి. మల్లేశం, సామాజికవేత్త, పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, వివిధ యూనివర్సిటీలకు చెందిన విద్యార్థి నాయకులు వేల్పుల సంజయ్, విద్యార్థి జేఏసీ నాయకులు చంద్రశేఖర్, తాళ్లూరి అజయ్, శరత్ నాయక్, కే రాజు, ప్రణతి, నిఖిత నాయక్ లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

### 2వేలు తగ్గిన బంగారం ధర

**హైదరాబాద్,మే1( వెలుతురు):**
బగారం ధరల పెరుగుదలతో దాదాపు 15శాతంకొనుగోళ్లు పడిపోయాయని నివేదికలు వెల్లడించిన వేళ ధరలు దిగి వచ్చాయి. అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్–టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర గత కొన్ని రోజులుగా కాస్త దిగొస్తోంది. అమెరికా–చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టడం, రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందానికి సంకేతాలు కన్పించడం, డాలర్ విలువ బలపడుతుండటంతో పుత్తడికి గిరాకీ తగ్గినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. గురువారం ఒక్క రోజే 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.2వేల పైన తగ్గింది. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.2,180 తగ్గి రూ.95,730 (10 గ్రాములకు) పలుకుతోంది. దాదాపు 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది. అటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధర కాస్త దిగొచ్చింది. ప్రస్తుతం ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో వరుసగా రెండో రోజు పుత్తడి ధర దిగొచ్చినట్లు–పేర్కొంటు–న్నారు. త్వరలోనే అమెరికా ఆర్థిక గణాంకాలు వెలువడున్నాయి. ఇవి కూడా పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశాలున్నట్లు– తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. అక్షయ తృతీయ సందర్భంగా దేశీయ మార్కెట్లో బుధవారం బంగారానికి గిరాకీ పెరిగింది. అక్షయ తృతీయ విక్రయాలు రూ.12,000 కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4,000 కోట్ల విలువైన వెండి కలిపి మొత్తంగా రూ.16,000 కోట్లు–గా ఉండొచ్చని ఆలిండియా జువెలర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా వెల్లడించారు.

# దూకుడు పెంచిన ఎసిబి

### ఏప్రిల్‌లో రికార్డుస్థాయిలో 21 కేసులు

**హైదరాబాద్,మే1( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ దూకుడు పెంచింది. అవినీతి, అక్రమాస్తుల విషయాల్లో కేసుల నమోదుతో దూసుకెళ్తుంది. కేవలం ఒక్క ఏప్రిల్ నెలలో మొత్తం 21 కేసుల నమోదు అయ్యాయి. 13 ఏసీబీ ట్రాప్ కేసులు, 2 అక్రమాస్తుల కేసులు, 2 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 2 ఆశ్చర్యపరిచే తనిఖీ కేసులు, 2 సాధారణ కేసులు చేసినట్లు–ప్రకటించింది. 20 మంది ప్రభుత్వ ఉద్యోగులు అరెస్ట్, రిమాండ్ చేయబడ్డారు. కాగా, 5. 02 లక్షల సొమ్మును ఏసీబీ సీజ్ చేసింది. ఒక అధికారి ఇంట్లో సోదాలు చేసి 3.51 కోట్ల రూపాయల అక్రమాస్తులను గుర్తించింది. మాజీ ఊకఈ హరిరామ్ అక్రమాస్తులు మార్కెట్ వాల్యూ ప్రకారమ్ 13.50 లక్షల ఆస్తులుగా గుర్తించారు. లంచం డిమాండ్ చేస్తే 1064 కాల్ చేయాలని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు పేర్కొన్నారు.

## సంపాదకీయం..

# కుడితిలో పడ్డ ఎలుకలా కాంగ్రెస్ !

కులగణనపై కేంద్రం అనూహ్య నిర్ణయం తీసుకోవడంలో రాజకీయ ఎత్తుగడ ఉండే ఉంటుంది. పహల్గాం సంఘటనకు ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం అసాధారణ రీతిలో ప్రతిస్పందించే అవకాశాలు ఉన్నాయని అందరూ భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా కేబినేట్ కులగణన నిర్ణయం తీసుకుంటుందని ఎవ్వరూ ఊహించలేదు. ఓ రకంగా కులగణనతో మోడీని ఇరుకున పెట్టాలని చూసిన రాహుల్‌ను గట్టి దెబ్బే కొట్టారని అనుకోవాలి. తెలంగాణ రోల్ మోడల్ అంటూ రాహుల్ ఎంతగా వగచినా...ఇక్కడ చేసిన కులగణనతో ఒరింగేమీ లేదు. కులగణన చేపట్టామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ముందుగా సిఎం సీటును బిసిలకు ఇవ్వలేరు. ఇవ్వాలని రాహుల్ కూడా పట్టుబట్టలేరు. అలాగే కులగణన కావాలంటూ గొంతుచించుకుంటున్న రాహుల్ తమ కుటుంబంలోని మూడు పార్లమెంట్ సీట్లను ముగ్గురు బిసిలకు ఇవ్వలేరు. కేవలం రాజకీయ డ్రామాల కోసం ఏదో ఒక సమస్యను తెరపైకి తేవడం, వాదులాడడం, గొంతు చించుకోవడం తప్ప..నిజంగా పేదలకు మంచి చేయాలన్న ధృఢసంకల్పం రాజకీయ నాయకుల్లో కొరవడుతోంది. దళితులు, ఆదివాసీలు, బిసిల పేర్లు చెప్పి ఓట్లు దండుకునే యత్నం తప్ప మరోటి కాదు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మధ్యలో కొన్నేళ్లు తప్ప కాంగ్రెస్ అధికారంలో ఉన్నా..కులగణనపై నోరు మెదపలేదు. పదేళ్ల యూపిఎ పాలనలో కూడా రాహుల్‌కు ఈ ధ్యాస రాలేదు. మోడీ అధికారంలో రావడం...పాతుకు పోగానే రాజ్యాంగం, కులగణన గుర్తుకు వచ్చి ఊరూవాడా ప్రచారం చేసుకుంటున్నారు. తెలంగాణలో కూడా అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించే ప్రయత్నాలు చేయడం లేదు. ఎన్నికల ముందు ప్రస్తావించిన సమస్యలపై పట్టింపు లేదు. అవినీతిలో కెసిఆర్ మునిగాడని, పదిలక్షల కోట్లు సంపాదించారని పదేపదే పాటపాడుతున్న అధికార కాంగ్రెస్ అవినీతిని రుజువు చేయలేక చతికిల పడింది. అందుకే రాజకీయాల్లో ఎవరి ఎజెండాలు వారివే. వాటిని తిప్పికొట్టేందుకు సహజంగానే ఎత్తులు వేస్తుంటారు. కాంగ్రెస్‌ను మరింత దెబ్బకొట్టే ఉద్దేశ్యంతో ఇక వారికి ఈ అంశంపై మాట్లాడే అవకాశం లేకుండా చేయడమే మోడీ ఎత్తుగడగా కనిపిస్తోంది. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే చూడాలి. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ, రిజర్వేషన్లను రాజీవ్‌గాంధీ లోక్‌సభలోనే వ్యతిరేకిం చారంటూ బిజెపి నుంచి విమర్శలు వచ్చాయి. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరాగాంధీయే తొక్కిపట్టారని ఆరోపణలూ ఎక్కుపెట్టారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కులగణన గురించి ఆలోచన చేయలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదన్న బిజెపి ప్రశ్నలకు కాంగ్రెస్ వద్ద సమాధానం లేదు. కాంగ్రెస్ తన విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలచుకుని దానిచుట్టే కార్యాచరణను రూపొందించుకుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 400 సీట్ల ఆధిక్యతను సాధించకుండా చేయటంలో కాంగ్రెస్ రాజ్యాంగం, కులగణన ప్రచారం బాగానే అడ్డుపడింది. మోదీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బీజేపీ రద్దుచేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశామనీ, దీనికి తామే రోల్ మోడల్ అని రేవంత్‌రెడ్డి ఇప్పటికీ పదేపదే ప్రచారం చేస్తున్నారు. అందుకే బిజెపి ఓ రకంగా ఎత్తుకు పైఎత్తు వేసిందనే చెప్పాలి. కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రంను దెబ్బతీసే ఆలోచనలో భాగంగానే బిజెపి జనగణన–కులగణను ఆమోదించి ఉంటుంది. ఓ రకంగా రాజకీయంగా కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం గానే చూడాలి. ఇది కాంగ్రెస్ చంకలు గుద్దుకుని ఎగిరే సందర్భం కూడా కాదు. బిజెపిని తక్కువ అంచనా వేసిన రాహుల్ తను తీసుకున్న గోతిలో తానే పడ్డారు. బిజెపి ఇలా చేస్తుందని ఊహించవుండరు. కులగణనపై కాంగ్రెస్ రాజకీయంగా మరింత విజృంభించకుండా బీజేపీ పావులు కదిపిందని చెప్పాల్సిందే. కులంతో పాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే అసలు రంగు బయటపడుతుంది. ఒక్క కులంతోనే సరిపుచ్చకుండా సామాజికంగా వారి ఆర్థిక స్థిగతులను కూడా వెలికి తీస్తే మంచిది. అప్పుడు కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డిమాండ్‌కు అర్థం లేకుండా పోతుంది. ఎందుకంటే మారిన ప్రపంచ పరిస్థితుల్లో కులాల ఆధారంగా వారి ఆర్థిక సామాజిక పరిస్థితిని నిర్వచించలేని రోజులు ఇవి. కుల రిజర్వేషన్లు వచ్చినా అవి కేవలం..ప్రభుత్వ ఉద్యోగాలకూ, ప్రభుత్వ విద్యాసంస్థలకూ మాత్రమే పరిమితం అయ్యే అవకాశాలే ఎక్కువ. ప్రైవేటు రంగానికి కూడా రిజర్వేషన్లను వర్తింపచేయాలనే డిమాండు ఉధృతమైనా ఆచరించడానికి ఆయా సంస్థలు సిద్దంగా లేవు. అలా చేస్తే వారు బిచాణా ఎత్తేస్తారు. నిజానికి కులాలకు ఎంతవరకూ రిజర్వేషన్లు ఉండాలన్న విషయంపై రాజకీయంగా ఇప్పటివరకూ ఏకాభిప్రాయం లేదు. కులజనాభాను బట్టి వాటాలు నిర్ణయించి, ఉద్యోగావకాశాలు ఇవ్వాలనే డిమాండ్ వస్తే..అది రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తుంది. ముందుగా రాజకీయంగా పదవులను ఇవ్వాలని కోరుతారు. సిఎంలు మొదలు మంత్రుల వరకు ఇప్పుడు పదవులు అనుభవిస్తున్న వారు చాపచుట్టేసి ఇంట్లో కూర్చోవాల్సి వస్తుంది. రాజకీయ రిజర్వేషన్లు లేకుండా మిగతా చోట్ల డిమాండ్ అన్నది సాధ్యం కాదు. అందుకే కేవలం కులాల లెక్కలు సేకరించడంతో పాటు, ఆర్థిక స్థితిగతులను కూడా పక్కాగా తేలిస్తేనే ఏయే కులాల్లో ఎంతమంది పేదలు ఉన్నారో తేలుతుంది. జనాభా సేకరణలో కులలెక్కలు చేపట్టం మొదలయితే ఇక ప్రతిసారీ ఇది కొనసాగించాల్సి ఉంటుంది. కర్ణాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వ హయాంలో పదేళ్లక్రితం వందకోట్లకు పైగా ఖర్చుపెట్టి చేసిన కులగణనపై ఏకాభిప్రాయాన్ని సాధించలేకపోయారు. ఇప్పటికీ ఆ కుల నివేదికను బయటపెట్టలేక పోతున్నారు. కర్ణాటకలో రెండు ప్రధాన కులాలైన వక్కలిగలు, లింగాయతులు తమ జనాభాను తక్కువగా చూపించారని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. తెలంగాణ కులగణనపైనా విమర్శలు ఉన్నాయి. చాలాందిని లెక్కల్లోకి తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో కులగణన ద్వారా ఏం సాధిస్తారో కాంగ్రెస్ చెప్పగలగాలి. పార్టీపరంగా అమలుచేయగలగాలి. అప్పుడే డిమాండ్‌కు అర్థం ఉంటుంది. మొత్తంగా కులగణన చేపట్టాలన్ననిర్ణయంతో కాంగ్రెస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యిందనే చెప్పాలి.

# నేడు అమరావతి పునర్నిర్మాణ సభ

- 58 వేల కోట్ల విలువైన పనులకు మోడీ శంఖుస్థాపన
- భారీగా ఏర్పాట్లు చేసిన కూటమి ప్రభుత్వం
- మధ్యాహ్నం 12కల్లా సభాప్రాంగణానిరి బస్సుల రాక
- సభికులకు బస్సుల్లోనే మంచినీరు, ఆహారం అందచేత
- మరోమారు అధికారులతో సమీక్షించిన మంత్రుల బృందం



**అమరావతి,మే1( వెలుతురు):**

ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం గురువారం జరగనుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా ఇది ప్రాంభం కానుంది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన కేవలం గంటా 25 నిమిషాలు పాటు ఉండనుంది. ఈ సందర్భంగా 58 వేల కోట్ల విలువైన పనుల శంఖుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రధాని మోడీ చేతుల మీద జరగనున్నాయి. రాజధాని అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని రానున్న తరుణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవాడ కలెక్టరేట్లో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. మోడీ అమరావతి పర్యటనను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా ప్రజా ప్రతినిధులకు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారథి దిశానిర్దేశర చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర సమీక్ష నిర్వహించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ప్రధానంగా ట్రాఫిక్ రోడ్లు, వర్షం వస్తే వచ్చే ఇబ్బందులపై దృష్టి పెట్టాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు ఇచ్చారు. అమరావతి పునఃనిర్మాణ పనులు పెద్ద ఎత్తున ప్రారంభం కానున్న వేళ రాజధానికి తరలివచ్చే వారి కోసం ప్రభుత్వం రవాణా వసతిని కల్పిస్తోంది. ఇందుకోసం ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులు, ఆర్టీసీ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. రాజధాని చుట్టుపక్కల ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, పశ్చిమ గోదావరి, ఏలూరు, ప్రకాశం జిల్లాల నుంచి ఎక్కువ మంది రానున్నారు. సభకు 6600 బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఒక్కొక్క బస్సులో 120 ఆహార పొట్లాలు,100 అరటి పండ్లు, 120 నీటి సీసాలు, 60 ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, 60 మజ్జిగ ప్యాకెట్లు ఉంటాయి. బస్సులు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు సభకు చేరుకునేలా ప్రణాళిక రూపొందించారు. దారిలో అల్పాహారం, సభకు వచ్చే సమయానికి భోజనం చేసి ప్రాంగణంలోకి చేరుకుంటారు. సభ నుంచి ప్రజలు తిరిగి బస్సు వద్దకు వచ్చే సమయానికి రాత్రి డిన్నర్‌కు సంబంధించిన ఆహారం ఆయా బస్సుల వద్దకు చేర్చే బాధ్యత పౌరసరఫరాల శాఖ తీసుకుంది. సభకు ఎలాంటి వాటర్ బాటిళ్లు తీసుకు రాకూడదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కిచిడి, చట్నీతో పాటు– ఒక ఆరెంజ్ పండు అందరికీ అందిస్తారు. తిరుగు ప్రయాణంలో దారిలోనే డిన్నర్ ముగించుకుని ఇంటికి చేరుకుంటారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున అధికారులు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మార్గ మధ్యలో ఉన్న ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. సభాప్రాంగణంలో ప్రతి గ్యాలరీలోనూ ఆరుగురితో కూడిన వైద్య బృందం ఉంటుంది. ఎవరైనా అస్వస్థతకు గురైతే ఎక్కడికి తరలించాలో గ్యాలరీ ఇంఛార్జ్ అధికారి సమన్వయం చేసుకుంటారు. మెడికల్ క్యాంప్ల ఏర్పాటు కూడా జరిగిందని మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. ప్రధాని మోడీ అమరావతి పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు.

## రాజ్‌నాథ్‌తో అమెరికా రక్షణమంత్రి సంభాషణ

### భారత్‌కు సంఘీభావం ప్రకటించిన మంత్రి

**న్యూఢిల్లీ,మే1( వెలుతురు):**

భారత రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ కు అమెరికా డిఫెన్స్ సెక్రటరీ పీట్ హెగ్సేత్ ఫోన్ ద్వారా మాట్లాడారు. జమ్మూ, కశ్మీర్ పహల్గాంలో అమాయక పౌరులను చంపడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భారత పౌరులకు జరిగిన నష్టానికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అమెరికా భారతదేశంతో సంఘీభావంగా నిలుస్తుందని చెప్పారు. భారతదేశం తనను తాను రక్షించుకునే హక్కుకు అమెరికా ఎప్పుడూ మద్దతు ఇస్తుందని కార్యదర్శి హెగ్సేత్ అన్నారు. ఉగ్రవాదంపై భారతదేశం చేస్తున్న పోరాటంలో అమెరికా ప్రభుత్వం యొక్క సంపూర్ణ మద్దతును ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్.. పాకిస్థాన్ ఎంతో కాలంగా చేస్తున్న అకృత్యాలని పీట్ హెగ్సేత్ కు వివరించారు. పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం, శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చే చరిత్రను కలిగి ఉందని రాజ్ నాథ్ వివరించారు. ప్రపంచ సమాజం ఇలాంటి దారుణమైన ఉగ్రవాద చర్యలను స్పష్టంగా, నిస్సందేహంగా ఖండించడం పిలుపునివ్వడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

## కష్టపడితేనే పనివిలువ తెలుస్తుంది

గురువారం మంగళగిరిలో ఉపాధి శ్రామికులతో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుంచి ఉపాధి శ్రామికులు హాజరయ్యారు. వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసిన వారిలో వివిధ జిల్లాల నుంచి పది మంది అధికారులను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఉపాధి శ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కష్టపడడం నేర్చుకోవాలని, వ్యవసాయంలో యువత శిక్షణ పొందాలని అన్నారు. అలాగే ఉపాధిని వ్యవసాయానికి జోడించాల్సి ఉందన్నారు. ఉపాధి శ్రామికులు మాటలు వింటే ఆనందం కలిగించిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధి పనుల ద్వారా పేదలకు ఆసరా కలుగుతుందని చెప్పారు. మొగల్తూరులో తమకు ఉన్న రెండు ఎకరాల పొలం అమ్మేసుకున్నామని గుర్తుచేశారు. తర్వాత ఎనిమిది ఎకరాలుకొని .. తాను వ్యవసాయం చేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. శ్రమ , కష్టం విలువ తనకు తెలుసునని పవన్ కల్యాణ్ అన్నారు. ఉపాధి కూలీ పదం తొలగించి ఉపాధి శ్రామికులంగానే పిలుస్తామని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు, మీడియా కూడా ఈ శ్రామికులు పదం వాడాలని విజ్ఞప్తి చేశారు. ఇరవై ఏళ్ల వయసులో ఏం చేయాలో తనకు తెలిసేది కాదన్నారు. ఆ తర్వాత తనవంతుగా శ్రమ ఆయుధంగా ముందుకు సాగానని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని తెలిపారు. శ్రామికులకు ఎంత మంచి చేయగలమో ఆలోచన చేస్తున్నామని అన్నారు. తమ మీద నమ్మకంతో ప్రజలు అధికారం అప్పగించారని తెలిపారు. మూగ జీవాల రోదన కూడా ఉండకూడదనేది తమ ఉద్దేశమని చెప్పారు. గజేంద్ర మోక్షం తరహాలో పంచాయతీ రాజ్ అధికారులు, సిబ్బంది మూగ జీవాల గొంతు తడుపుతున్నారని అన్నారు. తాము అదేశాలు ఇచ్చినా క్షేత్ర స్థాయిలో వారు పని చేస్తున్నందుకు అభినందిస్తున్నానని తెలిపారు. ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత జగన్ ప్రభుత్వానిదని ఆరోపించారు. మద్యం నిషేధిస్తామన్న వారు మద్యాన్ని ఏరులై పారించారని విమర్శించారు. పేదలు, శ్రామికులు కష్టాన్ని వైసీపీ ప్రభుత్వం దోచుకుని దాచుకుందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలను గాడిలో పెట్టి పాలన సాగిస్తున్నామని పవన్ కల్యాణ్ చెప్పారు. పల్లెల అభివృద్ధి దేశాభివృద్ధికి పట్టు–గొమ్మలని ఉద్ఘాటించారు. అందుకే పల్లె పండుగ పేరుతో రూ.377.37 కోట్లతో గోకులాలను పూర్తి చేశామని తెలిపారు. ప్రతి రైతుకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందన్నారు. 13,500 పశువుల తొట్టేల కోసం రూ. 60 కోట్లు– ఖర్చు పెట్టామంటే అది శ్రామికుల కష్టం వల్లేనని చెప్పారు. నాలుగు వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేశామని అన్నారు. మరో నాలుగు వేల కిలోమీటర్ల రోడ్లకు శ్రీకారం చుట్టామని చెప్పారు. డోలీ వెళ్లే ప్రాంతాల్లో రోడ్లు వేసి అంబులెన్స్‌లు వెళ్లేలా చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు విజన్‌తో మోదీ సహకారంతో ముందుకు సాగుతున్నామన్నారు. మొగల్తూరులో ప్రధాని జీవన్ జ్యోతి గురించి తెలియదని పవన్ కల్యాణ్ అన్నారు. ఒక్కరోజే వారందరికీ వర్తించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎండ తీవ్రత వల్ల చాలా మంది ఇబ్బందులు పడతారని అన్నారు. కార్మికులకు 11 గంటల్లోపు పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. పనులు పెండింగ్‌లో ఉంటే సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి చోట నీడనిచ్చేలా చిన్న పాకలు ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ ఉన్న పరిస్థితులు బట్టి నీడ పట్టు–న ఉండేలా పని ప్రాంతాల్లో చూసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు కూడా అందుబాటు–లో ఉండేలా చూడాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం వేతనాలను సీఎం చంద్రబాబు పెంచారని గుర్తుచేశారు. శ్రామికులు ప్రమాద భీమా కోసం బ్యాంక్‌తో ఒప్పందం చేసుకున్నామని అన్నారు. ప్రధాని మోదీ నిర్దేశకత్వర, చంద్రబాబు నాయకత్వంలో ఉపాధి హామీ శ్రామికులు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులు త్వరలో పూర్తి చేస్తాం. మనిషికి విల్ పవర్ ఉండాలి. దారిద్యం÷–ర పేరుతో ఎప్పుడూ పనులు ఆగకూడదు. పనిచేసే వాళ్లు ముందు ఉంటే దేశం త్వరగా అభివృద్ధి చెందుతుంది. నేను అయినా పని చేయడంలో ఎప్పుడూ ముందుంటా. పనిచేసే వారికి ముందు గౌరవం ఇవ్వాలి. మనకి కొన్ని జిల్లాల్లో చాలా దుర్భిక్షం ఉంది. రక్షిత నీరు ఇప్పుడు చాలా ప్రాధాన్యంగా మారింది. జలజీవన్ మిషన్ కింద రూ. 29 వేలకోట్లకు అనుమతి ఇచ్చారు. 2028 వరకు ఈ పనులు పూర్తి చేస్తాం. ఇంకా రూ.57 వేలకోట్లు– మనకి అవసరం ఉంటు–ంది. కేంద్రం నిధులు లేకపోతే మన రాష్ట్రం నడపలేమా. నిన్న సమీక్షలో ఈ అంశాలపై ఉన్నత స్థాయిలో చర్చించాం. డిప్యూటీ– సీఎం , ఇతర అధికారులు మానిటరింగ్ చేసేలా వార్ రూమ్ పెట్టాలని చెప్పాం. ఏపీలో పడే వర్షం వల్ల వచ్చే నీరు ఎలా సద్వినియోగం చేయాలనే దానిపై ఆలోచనలు చేయాలి. ఎన్నికల్లో గెలవడం కోసం వార్ రూమ్‌లు పెడుతున్నాం. కానీ మాకు ఓట్లకన్నా.. ప్రజల కష్టం తీర్చడమే ముఖ్యం. మంచి నీటి సమస్య తీర్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఫిల్టర్ బెడ్స్ చాలా దారుణంగా ఉన్నాయంటే... అది బాధ్యత రాహిత్యం 13,326 పంచాయతీ ల్లో వీటిపై దృష్టి పెట్టాలని చెప్పాం. ఆర్వో ఎలాంట్‌తో నీటి వ్యాపారం చేస్తున్నారు. అందులో ప్రమాణాలు ఎవరూ పాటించడం లేదు. దీనిపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి... మంచి నీరు అందించేలా చూడాలి. వాటర్ వార్ రూమ్స్‌ను జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు–చేయాలి. నీటి పరిరక్షణపై ప్రజలకు అవగాహన కలిగించేలా ప్రచారం చేయాలి. నీటి విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోండి.. నీటిని వృథా చేయకండని పవన్ కల్యాణ్ సూచించారు. ఉపాధి హామీ పథకంలో ఎంపిక చేసిన అధికారి శశిభూషణ్ మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతోమందికి ప్రభుత్వం ఆసరా కల్పిస్తుందని తెలిపారు.మన గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకుంటూ ఉపాధి పొందే అవకాశం ఉంటు–ందని చెప్పారు. ఏపీలో ఆదర్శవంతం గా ఉపాధి హామీ పథకం కొనసాగుతుందని అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ సూచనలతో ఈ పథకంలో చాలా మార్పులు చేశామని తెలిపారు. మొక్కుబడి పనులు కాకుండా ఫలితాలు కనిపించే పనులు చేపట్టామని చెప్పారు. ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేయడం ద్వారా అభివృద్ధి కూడా ఆవిష్కృతమవుతుందని తెలిపారు. ఈ పథకం కింద దేశంలో దాదాపు రూ. 86 వేల కోట్లు– ఖర్చు అయితే.. ఏపీలోనే రూ. 10వేల కోట్లు– ఖర్చు అయ్యాయని అన్నారు. వచ్చే ఏడాది మరింత ఆదర్శంగా ఉండేలా ఏపీలో పనులు చేపట్టి, అభివృద్ధి చూపిస్తామని అధికారి శశిభూషణ్ వెల్లడించారు.

## రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తా

చేయడం కాదు, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో ఏర్పాటు–చేసిన ప్రజావేదికపై సీఎం మాట్లాడారు. అమరావతిలో భూములు ఇచ్చిన వారికి ప్లాట్లను అభివృద్ధి చేసి ఇస్తున్నాం, దీనివల్ల వారు కోటీశ్వరులు అవుతారు. ఎన్నో విద్యా సంస్థలకు భూములు ఇచ్చాం. నేను చేపట్టిన ఎన్నో ప్రాజెక్టులకు సంబంధించి ఏ రైతుకూ అన్యాయం చేయలేదు. అభివృద్ధిని సహించలేని కొందరు ఇబ్బందులు పెడుతున్నారు. నెల్లూరు జిల్లాలో తరతరాలుగా వెనుకబడిన యానాది కుటుంబాలను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కులను ఏర్పాటు చేస్తాం. వీటిలో పరిశ్రమలను తీసుకువస్తాం. వ్యవసాయం తర్వాత పారిశ్రామిక రంగంలో కూడా ఉపాధి అధికంగా లభిస్తుందన్నారు. ఈ పార్కులలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాం. గతంలో నేను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చాను. దానివల్ల ఎందరికో ఉద్యోగాలు వచ్చాయి. ప్రస్తుతం ఏఐ వచ్చింది, భవిష్యత్తు కూడా దీనికే ఉంటు–ంది. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కింద అమరావతిలో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అదేవిధంగా విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురంలలో రీజనల్ హబ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యా సంస్థలను, పరిశ్రమలను అనుసంధానం చేస్తున్నాం. దీనివల్ల ఎందరికో ఉపాధి వస్తుంది. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలి. విదేశాల్లో తెలుగువాళ్లు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలి. దీనిని సాధించేందుకు అండగా ఉంటాం. సింగల్ విండో కింద రుణాలు, సబ్సిడీ ఇస్తాం. పారిశ్రామిక రంగంలో కొత్త విధానానికి శ్రీకారం చుట్టాం. పరిశ్రమల్లో ఉత్పత్తుల మార్కెటింగ్ కు కూడా ప్రభుత్వం సహకారం అందిస్తుంది. పారిశ్రామిక పార్కులలో పరిశ్రమలను తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదేనని అన్నారు. పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తాం. పారిశ్రామికవేత్తలను ఎవరూ బెదిరించకుండా చూసుకోవాలి. ఒక్కో పార్కుకు రూ.10–15 కోట్ల మేర నిధులు ఇస్తాం. వీటితో పాటు– ఐదు నుంచి పది ఎకరాలలో నానో పార్కులను కూడా ఏర్పాటు చేస్తాం. రైతులు కూడా పారిశ్రామికవేత్తలుగా మారవచ్చు, అదే మా లక్ష్యం అని సీఎం అన్నారు. మహిళలు కూడా పరిశ్రమలు పెట్టి ఆదాయాన్ని ఆర్జించాలి. మహిళలను కూడా అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. రాష్ట్ర రాజధాని ఏదంటే ప్రజలు మా అమరావతి అనే చెప్పుకోవాలి. రామయ్య పట్నం పోర్ట్ వద్ద పరిశ్రమలు వస్తున్నాయి. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. దగదర్తిలో విమానాశ్రయ పనులను త్వరలోనే ప్రారంభిస్తాం. రాయలసీమను గ్రీన్ ఎనర్జీ హబ్ గా మారుస్తాం. ఇలా రాష్ట్రమంతా అభివృద్ధి చేయాలనేదే నా ఆలోచన. ఆత్మకూరు నియోజకవర్గామికి సోమశిల నీటిని ఇచ్చే బాధ్యతను తీసుకుంటాం. తెలుగుదేశం పార్టీ జిల్లాలో చాలా కార్యక్రమాలు చేసింది. అందువల్లే నెల్లూరులో పది స్థానాల్లోనూ టీడీపీని గెలిపించారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలను ఆత్మకూరులో పెడతాం. అభివృద్ధి ఫలాలు పేదలకు అందాలి, పేదల జీవితాల్లో మార్పు రావాలి. పెన్షన్లను కూడా పెంచాం, విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లను కూడా పెంచిన పార్టీ టీడీపీనే. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వనన్ని పింఛన్లను మన రాష్ట్రం ఇస్తోందని సీఎం చెప్పుకొచ్చారు. ఇకపోతే ప్రపంచంలో ఎక్కడకి వెళ్లినా..నా రాజధాని అమరావతి అని ప్రతి ఒక్కరు చెప్పుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరు జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ప్రారంభించారు. అలాగే వర్చువల్‌గా 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం మొదలుపెట్టారు.14 ఎఫ్ఎఫ్‌సీలు,25 ఎంఎస్ఎంఈ పార్కులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం దగదర్తిలో త్వరలోనే ఎయిర్ పోర్టు పనులు ప్రారంభించి, త్వరగా పూర్తి చేస్తామన్నారు. పోర్టులు,రైల్వే లైన్లు, నేషనల్ రోడ్లు వస్తాయన్నారు. ఇప్పటికే చాలా పరిశ్రమలు వచ్చాయి. ఇంకా పరిశ్రమలు వస్తాయన్నారు. సోమశిల నీరు ఆత్మకూరుకి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి ఆనం, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో శంకర్ పల్లి మండల మరియు మున్సిపాలిటీ ప్రభుత్వ పాఠశాలలో పడిపోయిన ఉత్తీర్ణత శాతం

- ఉపాధ్యాయులు తీసుకుంటున్న జీతానికి విద్యార్థులకు ఇచ్చే ఫలితం ఇదేనా
- విద్యాధికారి పర్యవేక్షణ లోపం

**శంకర్ పల్లి వెలుతురు మే01**

శంకర్ పల్లి మున్సిపల్ మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలలో పదవ తరగతి ఫలితాలు 58 శాతానికి పరిమితమయ్యాయి. శంకర్ పల్లి మండలం మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 607 మంది బాలబాలికలు పరీక్షలు రాయగా 354 మంది విద్యార్థులు మాత్రమే పాసయ్యారు. అంటే 253 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. శంకర్ పల్లి కి చెందిన గురుకుల పాఠశాల ( మొయినాబాద్ లో ఉన్నది )లో అత్యధికంగా 92 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా అత్యల్పంగా శంకర్పల్లి బాలుర ఉన్నత పాఠశాలలో 38 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలో ఐదు పాఠశాలలలో ఉత్తీర్ణత శాతం 50 శాతానికి మించలేదు. పొద్దుటూరు ఉన్నత పాఠశాల విద్యార్థుల 90 శాతం ఉత్తీర్ణతతో రెండవ స్థానంలో ఉండగా శంకర్పల్లి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు 72% ఉత్తీర్ణతతో మూడో స్థానంలో నిలిచారు. శంకర్పల్లి బాలుర ఉన్నత




పాఠశాలలో 56 మందికి 21 మంది ఉత్తీర్ణత సాధించగా, కొండకల్లో 59 మందికి 24 మంది, జనవాడ ఉన్నత పాఠశాలలో 67 మందికి 28 మంది, మహాలింగాపురం ఉన్నత పాఠశాలలో 23 మందికి 11 మంది ఉత్తీర్ణులు అయ్యారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు 94 మంది పరీక్షలు రాయగా 47 మంది మాత్రమే ఉత్తీర్ణు లయ్యారు. తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంతకుముందు గంటల ప్రాతిపదికన ఉపాధ్యాయులతో బోధన చేపించినప్పుడు జీతం తక్కువ ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉండేది. వాళ్ల స్థానంలో ప్రభుత్వం తరఫున వచ్చినటువంటి ప్రభుత్వ అధ్యాపకులు లక్షల్లో జీతాలు అంటే జీతం ఎక్కువ ఉత్తీర్ణత శాతం తక్కువ. పర్వేద ఉన్నత పాఠశాలలో 48 మంది విద్యార్థులకు గాను 27 మంది, రావులపల్లి కలాన్ ఉన్నత పాఠశాలలో 14 మందికి గాను ఎనిమిది మంది, టంగుటూరు ఉన్నత పాఠశాలలో 23 మందికి గాను 14 మంది, కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో 11 మందికి గాను ఏడు మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో 49 మందికి గాను 33 మంది, మహ రాజ్ పేట ఉన్నత పాఠశాలలో 19 మందికి 13 మంది, శంకర్ పల్లి బాలికల ఉన్నత పాఠశాలలో 57 మందికి 41 మంది ఉత్తీర్ణులయ్యారు. శంకరపల్లి మండల ఇన్చార్జి విద్యాధికారి సయ్యద్ అక్బర్ ప్రధానోపాధ్యాయుడిగా పని చేసే జన్వాడ ఉన్నత పాఠశాలలో 42 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఉద్దీనులయ్యారు. జన్వాడలో 67 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 28 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఈ విధంగా ప్రభుత్వ బడులను బలపాతం చేసేటటువంటి విద్యాధికారి పాఠశాలలోనే ఉత్తీర్ణత శాతం తగ్గడం చూస్తే ఆయన పనితీరు ఎంత మెరుగ్గా ఉంది విద్యార్థులు తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలి. ఈ విధంగా లక్షల్లో జీతాలు తీసుకుంటూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే అధికారం ఉపాధ్యాయులకు లేదని చెప్పకనే చెప్పవచ్చు ఇకనైనా ప్రభుత్వం ఈ ప్రభుత్వ ఉపాధ్యాయుల బోధనపై దృష్టి సారించి ఉత్తీర్ణశాతం పెంచే దిశగా ప్రయత్నాలు చేయాలని విద్యా నిపుణులు కోరుతున్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి కావాల్సిన స్థలంపై రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం

- మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు వెలుతురు మే 01:**

మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నిర్మించబోయే ఇంటిగ్రెటెడ్ పాఠశాల కు అవసరమయ్యే స్థలానికి సంబంధించి మునుగోడు లోని క్యాంప్ కార్యాలయం లో రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఇంటిగ్రెటెడ్ పాఠశాలను మునుగోడు కేంద్రంలోనే నిర్మించాలనే తలంపుతో ప్రభుత్వ భూమి ఎక్కడెక్కడ ఉందనే విషయాలపై ఆరా తీశారు... మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములు ఎన్ని కబ్జాకు కురయ్యాయి ఎంత మిగిలి ఉంది సర్వే చేసి తేల్చాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు.. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంతోపాటు భవిష్యత్తు లో ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా ప్రభుత్వ నిర్మాణాలు చేపట్టడానికి భూమి అవసరం ఉందని ప్రభుత్వ భూమి ని గుర్తించి దానిని ప్రజా అవసరాలకు ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు.. మునుగోడు నలుమూలల ప్రభుత్వ సర్వే చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశం లో చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఎమ్మార్వో నరేందర్, డిప్యూటీ ఎమ్మార్వో నరేష్, సర్వేయర్ నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో, కార్మికుల హక్కులను కాపాడుకుందాం ..

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్




**కూకట్ పల్లి మే 1 వెలుతురు:**

మే డే పోరాటం లో అసువులు బాసిన మహనీయుల పోరాటం నీ ప్రతి కార్మికుడు పోరాట స్ఫూర్తి గా తీసుకోని పోరాటాలు నిర్వహించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతం లో సీఐటీయూ జెండాను కార్మికులు ఘనంగా ఎగరావేశారు. అనంతరం కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ చికాగో నగరంలో అమరులైన అమర వీరులు 8గం. పని విధానం కోసం పోరాడి సాధించిన గొప్ప పోరాటం, మన దేశం లో మోదీ ప్రభుత్వం ఈ 8గం. పని విధానం నీ తీసివేసి 12-16గం. పని విధానం తీసుకు వస్తాం అని చట్టాలు చేస్తున్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకం గా కార్మిక లోకం తిరగపడి పోరాటం చేద్దాం అని అన్నారు. అంతే కాదు కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను మారుస్తూ 4 లేబర్ కోడ్ లుగా తీసుకు వస్తుందని ఈ 4లేబర్ కోర్డ్ లు కార్మికులను కట్టు బానిస లుగా చెయ్యడమే అని అన్నారు. యాజమాన్యం లను మరింత దోపిడీ చేస్కోవడం కోసం చట్టాలు తెస్తున్న కేంద్ర ప్రభుత్వం ను నిరసిస్తూ ఈ మే 20 న దేశ వ్యాప్త సమ్మె ఉందన్నారు. ఈ దేశ వ్యాప్త సమ్మె తో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి, కార్మిక లోకం సమ్మె లో పాల్గొనీ కేంద్ర ప్రభుత్వం కీ బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అమిత్ కేపాసిటర్ కార్యదర్శి మల్లేష్, నిచ్చినో ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కార్యదర్శి యాదవరెడ్డి, ఓల్డ్ బోయినపల్లి సీఐటీయూ నాయకులు వెంకట్ నర్సయ్య, శ్రీధర్, సబియా, అనిత, చైతన్య, మంజుల, సుమలత, సురేష్, శ్రీనివాస్, వినోద్, సారయ్య, శివాజీ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


## కార్మికుల ఐక్యత, పోరాటా లకు నిదర్శనం మేడే.. గొట్టిముక్కల పాండురంగరావు...



**కూకట్ పల్లి మే 1 వెలుతురు:**

కార్మికుల ఐక్యత, పోరాటా లకు నిదర్శనం మేడే దినోత్సవం అనితెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగ రావు అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ద్వారాక నగర్ లో ఏర్పాటుచేసిన మేడే వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తెలంగాణ సినిమా రచయితల సంఘం అధ్యక్షులు పులి అమృత్, జిల్లా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్, నాయకులు అశోక్, శోభన్, క్రిష్ణ, భాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగరావు మాట్లాడుతూ కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందన్నారు. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మికులు పోరాడి సాధించిన మేడే ప్రతి ఒక్కరికి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## SSC ఫలితాలలో కృష్ణవేణి విజయ కేతనం




**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 1 :**

మున్సిపాలిటి లోని కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయ దుందుభి మోగించారు దొంతరి శాలిని 600 మార్కులకు గాను 559 మార్కులు , యం.డి రబియ 556 మార్కులు, వర్కాల రోహిత్ 550 మార్కులు మరియు 25 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు , 51 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించినందుకు పాఠశాల చైర్మన్ గుత్తా గోపాల్ రెడ్డి కవిత విద్యార్థుల ను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉయ్యాల రమేష్ గారు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు .

## కార్మికుల హక్కులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."

**కూకట్ పల్లి మే 1 వెలుతురు:**

దేశ నిర్మాణంలో కీలక భూమికలైన కార్మికులు, వారి శ్రమను, శక్తిని ప్రతి ఒక్కరం గుర్తించి, గౌరవించాల్సిన అవసరం ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి, వారిని ఘనంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులను ఆత్మీయంగా పలకరించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని పలు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావం ఏ ఒక్క దేశం, సంఘటనకో పరిమితం కాదని శ్రమ దోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే ' మేడే ' అని అన్నారు. జిహెచ్ఎంసి కార్మికుల శ్రమ చాల గొప్పదని, ఉదయం లేచి రోడ్లు ఊడవడం లాంటి అనేక పనుల్లో శ్రామికుల శ్రమను గుర్తించాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, వారికి సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని శ్రమకి తగిన గౌరవం లభించాలన్నారు. వృద్ధి లక్ష్యాల్లో కార్మికుల పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి తగిన ప్రాధాన్యం ఇస్తుందని వారి సమస్యలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్మికులు దేశ నిర్మాణంలో మేలిమి కఠిన శ్రమతో తమ వంతు పాత్రను నిబద్ధతతో పోషిస్తున్నారు. అయితే, ఈ రోజుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తగిన వేతనాలు, భద్రత, న్యాయమైన ఉద్యోగ ప్రమాణాలు ఇవ్వడం మా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది. కార్మికుల హక్కులు కాపాడేందుకు ప్రతి స్థాయిలో పోరాడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, యూత్ నాయకులు జహంగీర్, సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప గౌడ్, బండి సుధ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, పవన్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే రాహుల్ గాంధీ విజన్ అమలు కాబోతుంది

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి మే 1 వెలుతురు:**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ కు తలొగ్గి కులగణన చేసేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. జనగణనతో పాటు కులగణన చేయాలనీ కేంద్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, అధికార ప్రతినిధి లింగం యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ 1931 లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ముందుగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసి దేశానికి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల్లో కుల గణన చేపట్టడం తెలంగాణ ప్రభుత్వ విజయం. దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నాము. దేశంలో 90 శాతం ఉన్నపేద వర్గాలకు వనరుల్లో, సంపదలో వాటా దక్కాలన్న రాహుల్ గాంధీ బలమైన డిమాండ్ తో.. కులగణన చేపట్టి, వారి జనాభాకు తగ్గట్టుగా వాటా పంచాలన్న



ఆయన న్యాయమైన డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా కుల గణన చేపట్టి, న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు లభించాల్సిన వాటాను అందించాల్సిన అవసరం ఉన్నది. రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్ లాగా భావించి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇప్పటికే కులగణన చేపట్టడం జరిగింది. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చేందుకు అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. దాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నాం. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. 50% రిజర్వేషన్ల పరిమితిని బద్దలు కొట్టే సమయం ఆసన్నమైంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో దక్కాల్సిన వాటా కోసం కుల గణన చేపట్టి రిజర్వేషన్లు పెంచాల్సిన అవశ్యకత ఏర్పడింది అన్నారు. రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకుని అమలు చేయాలి. కుల గణన సొంత గుప్పిట్లో పెట్టుకోకుండా.. జనాభా ప్రాతిపదికన సంపద పంచాలి అన్నారు. బీసీ కులగణన అంటే చేయలేరని ఎగతాళి గా చూశారు. హైడ్రా కూడా దేశంలో ఆదర్శంగా నిలవబోతుంది అని, మేడే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం గిగ్ కార్మికులకు ఒక ముసాయిదాను తెస్తుంది. దీనితో తెలంగాణ లో 40వేల మంది కార్మికులకు న్యాయం జరుగుతుంది అన్నారు.

## శంకర్పల్లి పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే



**శంకర్ పల్లి వెలుతురు మే01**



శంకర్పల్లి పట్టణ కేంద్రంలో మున్సిపల్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా జరిగింది మేడే సందర్భంగా సిఐటియు జెండాను వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మల్లేష్ ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు రాధా హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులందరూ మే డే స్ఫూర్తితో వారి హక్కుల కోసం పోరాటం నిర్వహించాలని అన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతం ప్రకారం ఎర్రజెండా సిఐటియు పనిచేస్తుందని శంకర్పల్లి పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై సిఐటియు సమరశీల పోరాటాలు నిర్వహించిందని వారి వేతనాల పెంపు కోసం అనేక పోరాటాలు సిఐటియూ ఆధ్వర్యంలో చేశామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా అనేక చట్టాలు తీసుకు వస్తున్నారని కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని ఇది కార్మికులను బానిసత్వంలోకి నెట్టేలా చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బిసోల్ల రమేష్, ఉపాధ్యక్షులు సత్యం మోహన్ కృష్ణ సహాయ కార్యదర్శులు శ్రీకాంత్ లక్ష్మి మున్సిపల్ కార్మికులు అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మండల క్రియాశీలక కార్యకర్తల సమావేశం..



**గజ్వేల్ వెలుతురు మే 01:**

మండల పరిధిలోని పిడిచేడ్ గ్రామంలో నిర్వహించిన ఈ సమావేశంకీ ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అదేవిధంగా దేశవ్యాప్త జనగణనతో పాటు కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం లోని నరేంద్ర మోడీ గారు తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయం అని మొన్న జమ్మూ కాశ్మీర్ జరిగిన తీవ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాబోయే రోజుల్లో ఖచ్చితంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు పాకిస్తాన్ పై తగిన చర్యలు తీసుకుంటారని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ లు ఎల్కంటి సురేష్, బండారి మహేష్ సీనియర్ నాయకులు వాంజరి రాజు, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మణె శేఖర్,మండల నాయకులు ఇప్ప స్వామి, బాలయ్య,కర్ణల శ్రీనివాస్ , బోయిని సత్యం, ప్రభాకర్, భీం కూమార్,భాస్కర్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్, మహేష్ చారి, అనిల్,వినోద్, అరవింద్, కూమార్ గౌడ్,సాయికిరణ్,స్వామి , లక్ష్మణ్ రెడ్డి ,మురారి లక్ష్మణ్, బాలకోటి,శ్రావణ్,అంజగౌడ్,రాజు , కనకరాజు,ప్రభు, అరవింద్ రెడ్డి,రాములు,చందు, నవీన్, శ్యాం,రాజు,కనకరాజు, నాగరాజు, మండల ముఖ్య నాయకులు బుతు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# చికాగో అమరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాటలకు సిద్ధంకండి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్





**కరీంనగర్ వెలుతురు మే 01:**

చికాగో అమరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధన కోసం కార్మికలోకం ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు గురువారం రోజున మే డే పురస్కరించుకొని రామడుగు మండలంలో అనేక గ్రామాల్లో ఎర్ర జెండాలు ఎగురవేశారు ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ పని గంటలు తగ్గించాలని చికాగో లో కార్మికులు చేసిన పోరాట ఫలితమే చట్టాలు వచ్చాయని, ప్రపంచ వ్యాప్తంగా కార్మిక లోకం 139 సంవత్సరాలుగా మే డే ను పండుగ దినంగా ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో కార్మికులు అనేక సమస్యలను సవాళ్ళను ఎదుర్కోవల్సిన సమయం ఆసన్నమైందని, అందరు ఐక్యంగా ఉంది పోరాడాలని అన్నారు. కేంద్రంలో నరేంద్రమోది ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ చట్టాలను నిర్వీర్యం చేయాడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లుగా తెచ్చారని దీనివల్ల కార్మికుడు శ్రమ దోపిడీకి గురవుతారని, రక్షణ లేకుండా పోతుందని, కార్మిక శాఖ ద్వారా వచ్చే సంక్షేమ ఫలాలు అందె పరిస్థితులు లేకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. 139 వ మే డే సందర్భంగా కార్మిక లోకం ప్రతిన బూని కార్మిక చట్టాల పరిరక్షణ కోసం, శ్రమ దోపిడీ లేని వ్యవస్థ కోసం, హక్కుల సాధన కోసం సంఘటీత, ఆసంఘటిత రంగ కార్మికులు ఐక్యంగా పోరాటలకు సిద్ధం కావాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గోడిశాల తిరుపతి గౌడ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్, ఉమ్మెంతుల రవీందర్ రెడ్డి, సినియర్ నాయకులు గంటె రాజేశం, వేముల మల్లేశం, శంకరయ్య, నాంపెల్లి, లక్ష్మన్, మామిడి తిరుపతి, పెద్దులు, మల్లయ్య, పుష్ప, లక్ష్మి, భారతి, లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్తంగా కుల గణనపై కరీంనగర్ బిజెపి హర్షం...

- తెలంగాణ చౌక్ లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం...
- దేశవ్యాప్తంగా కుల గణన సాహసోపేత , చారిత్రక నిర్ణయం...
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి




**కరీంనగర్ వెలుతురు మే 01:**

దేశవ్యాప్తంగా జనాభా లెక్కల తో పాటు కులగణన చేపట్టాలని ప్రధాని మోదీ, కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ గురువారం రోజున తెలంగాణ చౌక్ లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ
కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగనన చేపట్టడం సాహసోపిత, చారిత్రక నిర్ణయమన్నారు. 48 ఏళ్లు దేశంలో అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ జనాభా లెక్కల్లో ఎప్పుడు కులగణనను చేపట్టలేదు కానీ నేడు దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని ముసలి కన్నీరు కారుస్తూ పనికిమాలిన రాజకీయ డ్రామాలు చేసిందని ఘాటుగా విమర్శించారు. దేశ ప్రజానీకానికి ప్రయోజనము కలిగించే ఏ విషయం,అంశంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు పరిష్కారాలు చూపెట్టకుండా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనవసర రాద్ధాంతాలు చేస్తూ, చిల్లర రాజకీయాలకు అలవాటు పడిందన్నారు. కొన్నాళ్లుగా కుల గణనపై కాంగ్రెస్ చేస్తున్న రాజకీయ డ్రామాలకు కేంద్ర ప్రభుత్వం ఫుల్ స్టాప్ పెట్టే విధంగా దేశవ్యాప్త జనాభా లెక్కల తో పాటు కులగనన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. కేంద్ర కులగణన అనేది ఎప్పుడు అత్యంత శాస్త్రీయమైదనీ, కులాల వారీగా జనాభా ఎంతో తేలిపోతోందన్నారు. జనాభా ఆధారంగా రిజర్వేషన్లలో సబ్బడ వర్ణాలలోని బీసీ ,ఎస్సీ ,ఎస్టీలకు న్యాయం జరుగుతుందనీ తెలిపారు. ఈ సజావుగా జరిగేలా రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని కోరారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగాల పరంగా ఎంతో ప్రయోజనం కలగబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తేలుతుందని , తద్వారా ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశం ఉందని తెలిపారు.

కుల గణన పై చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు కరీంనగర్ జిల్లా బిజెపి పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఇట్టి ప్రోగ్రాంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ , మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , స్టేట్ కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు ఓబిసి మో ర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టిబాబు , నగర జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి , మామిడి చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరించిన ఏఐటీయూసీ నాయకులు



**వెలుతురు నారాయణఖేడ్ మే 01 .**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా మే డే నిర్వహించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి ఆనంద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మేడే పండుగను నిర్వహిస్తారన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న రోజు మే డే అన్నారు హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు ఇప్పటికే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల ఉద్యోగుల సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తున్నామన్నారు ఇప్పటికైనా పాలకవర్గాలు కార్మికులకు సంబంధించిన కనీస వేతనాలు జీవోలను అమలు చేయాలన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాల్ని తీసుకురావడానికి తీవ్రంగా ఖండిస్తామన్నారు ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆర్టీసీ డ్రైవర్ పర్మినెంట్ చేయాలని హమాలీ కార్మికుల కనీస వేతనాలు అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రభుత్వాలు స్పందించకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కనీస వేతనాలకు పోరాటానికి సిద్ధమవుతామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అశోక్ దత్తు రెడ్డి పుప్పాల అశోక్ లక్ష్మణ్ గణేష్ రవి కాశీనాథ్ నరసమ్మ ఆనంద్ రాజు నరసింహులు సురేఖ సాయమ్మ కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ , ఏఐటీయూసీ,ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 1 :**

మండల కేంద్రంలో సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ సిపిఐ పార్టీ కార్యాలయం ముందు జెండాను సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి ఎగురవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1వ తేదీన రోజుకు 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు లక్షలాదిమంది నిరసన ప్రదర్శన నిర్వహించగా పోలీసులు జరిపిన కాల్పుల్లో కొంతమంది చనిపోగా వారి రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండాగా ఎగురవేయడం జరిగిందన్నారు ఆ మేడే స్ఫూర్తితో కార్మికుల పోరాటం మరింత పదునెక్కించి ఎనిమిది గంటల పని దినాలను సాధించుకుందన్నారు. ఆటో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో వలిగొండ రోడ్డులో ఏర్పాటుచేసిన ఏఐటీయూసీ జెండాను జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ ఎగురవేశారు వ్యవసాయ మార్కెట్ యార్డు ముందు సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జెండాను పి. శంకరయ్య ఎగురవేశారు ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ మాట్లాడుతూ హమాలి, ఆటో, ట్రాన్స్పోర్ట్ ,కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని, లేబర్ కోడ్లను, రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, ఆటో డ్రైవర్లకు 60 సంవత్సరాలు దాటిన వారికి 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ ,బోనస్, పెన్షన్, చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు టంగుటూరి రాములు, ఎస్ ఏ రెహమాన్, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, నీళ్ల బిక్షపతి, రండి నరసింహ, కొండూరు వెంకటేష్, బోయ మంకులు, ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు, ముప్పిడి నరసింహ, బెడద రమేష్ ,పాప గళ్ళ మల్లేష్ ,గంగాదేవి రమేష్, బందెల స్వామి, పబ్బురాజు, శ్యామల రవి కుమార్, నల్ల పరమేష్, గుండెబోయిన భాస్కర్ బండి రమేష్, ఎస్ కే సలీం, నరేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు .

## తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో మే డే ఉత్సాహాలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్, మే 1:**

శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు జరిపిన పోరాట ఫలితమే మే డే అని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (టీవీఈయూ) హెచ్-82 సంఘం డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని లింగస్వామి గౌడ్ అన్నారు. గురువారం చౌటుప్పల్ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఆఫీస్ ఎదుట మే డే ను పురస్కరించుకొని ఆ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకు వెళ్లదని చెప్పారు. నాడు చికాగోలో కార్మికుల హక్కుల కోసం సాధించుకున్న రోజే మే డే అని పేర్కొన్నారు. ఆ కార్మికుల స్ఫూర్తితోనే ప్రపంచం అంతా మేడే వ్యాపించిందన్నారు. అంతేకాకుండా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నోముల జైపాల్ రెడ్డి, చింతకింది సురేష్, బోదుల రామానుజన్, రవి చారి, బర్రె రాజశేఖర్, పులిగిల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా వేలేఖరి తల్లీ కూన సరోజన పార్థివదేహానికి చిలువేరు సమ్మి గౌడ్ నివాళులు



**కేసముద్రం వెలుతురు మే 01:**

కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కూన శ్రీను, సతీష్ ల మాతృమూర్తి సరోజన మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఘన నివాళులర్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారిని ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కొండేటి కళాధర్,ఎసల్ల సత్యనారాయణ, మోరపాక జగన్, చంద్రగిరి వంశీకృష్ణ, గాజుల రవి, కమటం స్వామి కొంతం రవి తదితరులు ఉన్నారు.



## ఐ న్ టు యూ సీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 1 :**

స్థానిక రాజీవ్ స్మారక భవనం ముందు మేడే సందర్భంగా ఐఎన్టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచంద్రం జెండా ఆవిష్కరించి ఘనంగా మేడే ఉత్సవాలు జరిపారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ పాశం సంజయ్ బాబు, ఐఎన్ టీ యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య, బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య, మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు .

# కార్మిక హక్కుల దీక్షా దినం మే డే

## మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 1 :**

పట్టణ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) CPM, CITU చౌటుప్పల కమిటీల ఆధ్వర్యంలో గురువారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో జెండాలను ఎగురవేస్తూ మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు విచ్చేసి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మల్లెబోయిన సుగుణమ్మ కార్మికురాలు మరణించడంతో వారి కుటుంబానికి సీతారాములు గారి చేతుల మీదుగా 10.000 రూపాయలు ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల దీక్ష దినం మే డేఅని అన్నారు అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేస్తాం నయా ఉదారవాద విధానాలను ప్రతికటిద్దాం అని పిలుపునిచ్చారు పెట్టుబడిదారుల కార్పొరేట్ మతోన్మాదుల, దోపిడి దాడులు, అణిచివేతలు. వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడుతూ వర్గ ఐక్యతను సాధించి వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. మే డే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం కార్మిక వర్గ విజయానికి చిహ్నం. కార్మిక వర్గ ప్రతిఘటన వల్లనే ఎనిమిది గంటల పని దినం చట్టం చేయబడిందని అన్నారు బిజెపి ప్రభుత్వం లౌకిక ప్రజాతంత్ర మౌలిక విలువలను మట్టుబెట్ట చూస్తుందని అన్నారు మత విద్వేషాలను రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తుందని విమర్శించారు. మతోన్మాద కార్పొరేట్ బిజెపి విధానాల వల్ల దేశంలో కుల మత ప్రాంతీయ వైశ్యామ్యాలు దురంకార దూరనులు పెరుగుతున్నాయని అన్నారు. ఇవి కార్మిక వర్గా ఐక్యతకు విశాల కార్మికు ఉద్యమ ప్రయోజనాలకు అత్యంత ప్రమాదకరంగా మారాయి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక పెట్టుబడిదారీ అనుకూల కార్పోరేట్,మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రత్యేకించి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రజల ఆస్తుల ను ప్రవేట్ పరం చేయరాదని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, రాజ్యాంగం ద్వారా పొందిన ప్రాథమిక హక్కులను నిలుపుకోవాలని అన్నారు .పాలకులు అనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం మరింత పట్టుదలతో పోరాడుతూ మేడే అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం సిఐటియు రాష్ట్ర నాయకులు ఎండి పాషా అధ్యక్షతన పార్టీ ఆఫీసులో సభ నిర్వహించుకోవడం జరిగింది. ఈ సభకు రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, మాంద్ర శ్రీను, భవన కార్మిక సంఘం అధ్యక్షులు గుణముని రాములు, ప్రధాన కార్యదర్శి కలకుంట్ల శివ నాయకులు నెల కంటి నరసింహ, బండారు నరసింహ, దండ అరుణ్ కుమార్, గోపగోని లక్ష్మణ్. ఎండి ఖయుం, ఉష్కాగుల శ్రీనివాస్, గోశిక స్వామి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, ఉష్కాగుల రమేష్ ఎండి రేష్మ తూర్పునూరు మల్లేశం, చికూరి ఈ దయ తదితరులు పాల్గొన్నారు .



## కార్మికులు తమ హక్కులను వినియోగించుకోవాలి

- మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.సబిత పిలుపు
- హాజరైన జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్ శిరీషా




**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 1**

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా చట్టాలపై సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్స్ సివిల్ జడ్జ్, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ బి.సబితా, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి ఎస్.సిరీషాలు పాల్గొని మాట్లాడుతూ, శ్రమయే సమాజానికి మూలమని కార్మికులకు సరైన సౌకర్యాలు అందించే విధంగా యజమాన్యం చూడాలని, కార్మికులు 1886లో పోరాడి సాధించుకున్న హక్కులను వినియోగించుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కారం కాకపోతే మండల లీగల్ సర్వీస్ కామిటి జోక్యం తీసుకొని సమస్యలు పరిష్కరిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, సీనియర్ న్యాయవాది ఉయ్యాల హనుమంతు గౌడ్, ఉపాధ్యక్షులు యాదయ్య, లీగలైడ్ కౌన్సిల్ మామిడి వెంకటరెడ్డి, బి.అశోక్ కుమార్, బి.డేవిడ్, దినేష్ కుమార్, ఎన్.స్వామి, దంతూరి సత్తయ్య, రమేష్, గడ్డం నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.సోములు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలం జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, కోర్టు పోలీసు సిబ్బంది, భవన నిర్మాణ గ్రామపంచాయతీ, ఇతర కార్మికులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మనసున్న మహారాజు మన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

### పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 1**

మండలం కొత్తగూడెం గ్రామం లో నిరుపేద కుటుంబనికి చెందిన జవ్వాజి వెంకట లక్ష్మమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో, ఉన్నారన్న విషయాన్ని గ్రామంలో ఉన్నటువంటి శంబాల వెంకటేశం, చిల్లర కైలాసం తాజా మాజీ సర్పంచ్ ఇతర సభ్యులు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకువెళ్లగా, అతను పెద్ద మనసుతో ఆ కుటుంబానికి నేను అండగా ఉంటానని తక్షణమే పదివేల రూపాయల ఆర్థిక సహాయం(శంభాల వెంకటేశం ద్వారా) అందించినారు. ఇక మీదట కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగినది. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం కి వెంకట లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కృతజ్ఞతలు తెలిపినారు. మేము సైతం అంటూ గ్రామ ప్రజలు ఎవరికి తోచిన వారు 22,360, రూపాయలు సహాయం అందించినారు.

## జనగణతో పాటు కులగణన చేస్తామని ప్రకటించిన బీజేపీ పార్టీకి ధన్యవాదాలు

- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి బీసీ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.
- జాజుల లింగంగౌడ్




**హైదరాబాద్ వెలుతురు మే 01:** 2025 లో జరిగే జనగణనతో పాటు కులగణన చేస్తామని ప్రకటించిన బిజెపి పార్టీకి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సచివాలయంలో మీడియా సమావేశంలో జాజుల మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బీసీ కులగణన జరగాలని పోరాటాలు చేస్తున్నామని కులగణన జరిగితే జనాభా ప్రతిపాదికన ప్రజలందరికి న్యాయం జరుగుతుందని ఎవరి జనాభా ఎంత ఉందో తెలిస్తే వారి యొక్క జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందుతాయని ఈ నిర్ణయం వలన సమ్మిళిత అభివృద్ధి జరుగుతుంది. కులగణన వలన అణుగారిన వర్గాల ప్రజలకు,సంచార జాతులకు,నిమ్న వర్గాల వారి అవసరాలు తీరుతాయి. రాజ్యాంగ ఫలాలు,హక్కులు అట్టడుగున వారికీ కూడా చేరుతాయని అన్నారు.

## దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని బీసీ సంఘాలు చేసే పోరాటానికి మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు

### - బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మే 01:** దేశవ్యాప్త కులగణన పోరాటానికి మద్దతు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారినీ ఆయన నివాసంలో కలిసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసిన బీసీ నేత జాజుల లింగంగౌడ్ దేశవ్యాప్తంగా బీసీ సంఘాలు చేసే పోరాటంలో ప్రధాన ప్రతిపక్ష మైనటువంటి కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఈ దేశంలో మెజార్టీ ప్రజలకు సామాజిక న్యాయం దక్కాలని గత రెండు మూడు సంవత్సరాలుగా దేశంలో సామాజిక న్యాయమే లక్ష్యంగా మాట్లాడుతున్నటువంటి రాహుల్ గాంధీ గారికి మరియు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో కల్పిస్తామని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు,ఇదే సందర్భంగా దేశంలో సామాజిక న్యాయం కావాలంటే బీసీ సంఘాలతో కలిసి ప్రధాన ప్రతిపక్ష మైనటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా పోరాటం వలన ఈరోజు కేంద్రంలో ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం కులగణనను చేస్తామని ప్రకటించడంపై బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హర్షం వ్యక్తం చేస్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారినీ ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారూ.

## కొమ్మాయిగూడెంలో ఏఐటీయుసి అనుబంధ సంఘాలైన లారీ డ్రైవర్స్ మరియు క్లీనర్స్ యూనియన్, ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 1**

కొమ్మాయిగూడెంలో 139వ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, ఏఐటీయూసి మండల అధ్యక్షులు బత్తుల సత్తయ్య తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 1886 లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు చేపట్టిన నిరవధిక ఆందోళనకు గాను తమ డిమాండ్లు అయినటువంటి రోజు 16 గంటలు పనిని రద్దు చేసి,తమ ఆరోగ్యాలను కాపాడాలని 8 గంటలకు కుదించాలని, వారంలో ఒకరోజు సెలవు ఇవ్వాలని, సంవత్సరానికి ఒకసారి భోనస్ ఇవ్వాలనే డిమాండ్ల తో చేపట్టిన నిరవధిక సమ్మే, ఆందోళనలకు గాను నాటి యాజమాన్యం కార్మికుల పై కాల్పులు జరిపితే కొందరు కార్మికులు చనిపోవడం జరిగిందని, ఆ సంఘటనతో కార్మికులంతా ఏకమై ఉవ్వెత్తున ఉద్యమాన్ని ఉధృతం చేసారని ఆ క్రమంలో తమకు ఒక జెండా ఉండాలని కార్మికుల రక్తతర్పణంలో ముంచిన జెండా ఎర్రజెండాగా మారిందని, ఇండియాలో నాటినుండి నేటి వరకు ఏఐటీయుసి అనుబంధంగా అనేక సంఘాలు ఏర్పడ్డాయని , లారీ డ్రైవర్స్ మరియు క్లీనర్స్ యూనియన్, ట్రాక్టర్ యూనియన్ లాంటి అనేక సంఘాలు ఏర్పడి కార్మికుల పక్షాన పోరాడుతోందని మేడే స్ఫూర్తితో కార్మికులంతా ఏకమై కార్పోరేట్ లకు అనుకూలంగా చేసిన 4లేబర్ కోడ్ లను విరమించుకునేలా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని, వారు కార్మికులకు పిలుపునిచ్చారు. కొమ్మాయిగూడెంలో లారీ డ్రైవర్స్ మరియు క్లీనర్స్ యూనియన్ తరుపున బత్తుల సత్తయ్య కొబ్బరికాయ కొట్టగా యూనియన్ అధ్యక్షులు గోపగోని అశోక్ జెండా ఆవిష్కరణ చేసారు, కొమ్మాయిగూడెం ట్రాక్టర్స్ యూనియన్ తరుపున గోపగోని భాస్కర్ కొబ్బరికాయ కొట్టగా, ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షులు ఆకిటి శ్రీను జెండా ఆవిష్కరణ చేసారు..ఇంకా ఈ మేడే ఉత్సవాలలో లారీ యూనియన్ కోశాధికారి ఆకిటి సంజీవ, మాజీ అధ్యక్షులు వీరమళ్ళ రామలక్ష్మయ్య, బాలగోని శంకర్, గోపగోని వీరస్వామి, ఆకిటి శంకర్, మోటే రవీందర్, వీరమళ్ళ నర్సింహ్మా, బోయపల్లి శ్రీశైలం, గోంధ్ర శ్రీశైలం, మహిపాల్ రెడ్డి, ఆకిటి వెంకట్, పోషగోని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.







## ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేదేమీ లేదు,బానిస సంకెళ్లు తప్ప

- మేడే పోరాట స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలి
- సిపిఎం-సీఐటీయు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 1**

చికాగోలో కార్మికులు చిందిన రక్తం త్యాగ ఫలితాంగా వచ్చిన మేడే స్ఫూర్తితో, కార్మికుల సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలని, సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. స్థానిక మండల కార్యాలయంలో మేడే ఉత్సవాల సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్బంగా పూలమాల వేసి జోహార్లు అర్పించారు.అనంతరం సిపిఎం, సీఐటీయు ఆధ్వర్యంలో, మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి జండా ఆవిష్కరణలు జరిపారు. పని గంటలు తగ్గించాలని చికాగో నగరంలో పోరాడిన వీరుల బలిదానంతో, మేడే ఏర్పడిందని ఇప్పటికీ కార్మికులకు చేసిన పనికి కనీస పనికి కనీస వేతనం దక్కాలని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అన్నారు. కనీస వేతన నెలకు 26వేల రూపాయలు అందించాలని అన్నారు.

సీఐటీయు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

సీఐటియు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన సంఘటిత, అసంఘటిత కార్మిక రంగాలు భవన నిర్మాణ కార్మికులు, హమాలి, గ్రామ పంచాయంతి, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ సంఘాలు జండా ఆవిష్కరణ జరిపారు. సీఐటీయు మండల కన్వీనర్ గొరిగే సోములు, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, దేశ వ్యాప్తంగా ఈ నెల 20న జరిగే సమ్మెను జయప్రదం చేసి కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, బోయిని ఆనంద్, నాయకులు గాదె నరేందర్, నాగటి ఉపేందర్, మీర్ ఖాజా అలీ, గన్నేబోయిన విజయ భాస్కర్,నీల అయిలయ్య,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ఆముద ఆంజనేయులు, సీఐటీయు జిల్లా నాయకులు బందెల బిక్షం,గ్రామ పంచాయతి కార్మిక సంఘం నాయకులు నకిరేకంటి రాము, గాదె ఎల్లయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తరిగొప్పుల వెంకట్ రెడ్డి, రాసాల రమేష్, గొల్లూరి నాగరాజు, హమాలి సంఘం నాయకులు గొరిగె అంజయ్య, నాగటి అంజయ్య, నాయకులు పల్లె సత్యం, గంజి అశోక్, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 1 :**

భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి సారధ్యంలో దేశంలో జనగణన మరియు కులగణన చేపడుతున్న సందర్భంగా నరేంద్ర మోడీ కి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ గురువారం రోజు పాలాభిషేకం చేయనైనది. 1931 సంవత్సరం తదుపరి ఈ మొత్తం ప్రక్రియ ప్రారంభమవుతుంది అనేక పార్టీలు ప్రభుత్వాలు హామీలు ఇచ్చాయి తప్ప ఆచరణలో చూపలేదు కొన్ని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో తప్పులు తడకగా కుల గనన చేసి గొప్పలు చెప్పుకుంటున్న నాయకులు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక కులాలను కొన్ని మతాలను లేకుండా చూయించారు, తెలంగాణ రాష్ట్రంలో వేలాది చర్చిలు ఉన్నవి కానీ కులగణన లో రాష్ట్రంలో క్రిస్టియన్ ఒకరు కూడా లేకపోవడం, కాంగ్రెస్ ఓటు బ్యాంకు కులగణనన అని రాష్ట్ర ప్రజలకు అర్థం అయినది క్రిస్టియన్ లోకి మారిన వారిని ఎస్సీగా గుర్తించకపోవడం ఎస్సీ, బిసి కులాల విద్యావంతులకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది మైనార్టీలలో లక్షలాది మందిని లెక్కలోకి చూపకపోవడం మైనార్టీ ముస్లింలలో కులాలను చూయించకపోవడం, కాంగ్రెస్ కులగననతో తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసింది కేంద్ర ప్రభుత్వం ఈ జనగణన , కులగనన నిశ్పక్ష పాతంగా చేయించి అన్ని మతాల అన్ని కులాల అట్టడుగు వర్గాలకు న్యాయం జరిగే విధంగా జన గణన నిష్పక్షపాతంగా జరిగే విధంగా చేయాలని చౌటుప్పల్ బిజెపి పార్టీ కోరుచున్నది, కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల కోసం కొన్ని వర్గాలకే న్యాయం జరిగే విధంగా చేసిన తప్పుల తడక కులగణనని ఎండ కట్టాలని భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వానికి, అలాగే సంబంధిత అధికారులకు సూచిస్తున్నది ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ , కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి , ఉబ్బు బిక్షపతి, బాతరాజు సత్యం, గొడుగు వెంకటేశం గౌడ్, కాసుల వెంకటేశం గౌడ్, కడవేరు పాండు, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య యాదవ్, పర్నె శ్రీనివాస్ రెడ్డి, దిండు భాస్కర్, ఉష్కాగుల నాగరాజు, అమృతం దశరథ, పబ్బు కుమార్, కంచర్ల వెంకట్ రెడ్డి, బాతరాజు సంజీవ, ఓరగంటి భాను, గంజి నాగరాజు, గుండేపల్లి వెంకటరెడ్డి, ఇటికాల దామోదర్ రెడ్డి, వంగాల రమాకాంత్, బాతరాజు లింగస్వామి, తూర్పునూరి శ్రీశైలం, సన్నీ, బాత రాజు శివశంకర్, తదితరులు పాల్గొన్నారు .




## తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

*లేని ఎడల ఆమరణ నిరాహార దీక్షకు చేస్తా తెలంగాణ ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షుడు ఆనగంటి కృష్ణ*



**హైదరాబాద్ వెలుతురు మే 01:** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షులు ఆనగంటి కృష్ణ కోరారు బెస్తవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల త్వరలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని వారు అన్నారుగత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నఉద్యమకారులను పట్టించుకోలేదు గౌరవించే లేదు ఎన్నో అవమానాలు పడ్డారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 250 గజాల ఇంటి స్థలం ఇస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదు వెంటనే ఉద్యమకారులకు ప్రభుత్వం చెప్పిన విధంగా అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు అదేవిధంగా ఉద్యమకారుల కుటుంబాలకు కేసులపాలై ఎంతో ఇబ్బందుల గురయ్యారు తెలంగాణ ఉద్యమం సమయంలో తమ ప్రాణాలు లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమ కోసం ఎంతో పోరాటం చేశామని అన్నారు ఇప్పుడు ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో 250 గజాల స్థలం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల ఆమారా నిరాహార దీక్ష చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారన్నారు

## ఎర్రజెండాను ఆవిష్కరించిన సిపిఎం హైదరాబాద్ నగర కార్యదర్శి వర్గసభ్యులు ఎం దశరథ్

**హైదరాబాద్ వెలుతురు 01:**

మే డే సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని ముషీరాబాద్. కవాడిగూడ బోలాక్పూర్ రాంనగర్ డివిజన్ లలో ఎర్రజెండాను ఆవిష్కరిస్తున్న సిపిఎం హైదరాబాద్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం దశరథ్ జండా ఆవిష్కరణలో పాల్గొన్న సిపిఎం ముషీరాబాద్ జోన్ కార్యదర్శి ఆర్ వెంకటేష్ కమిటీ సభ్యులు కే రమేష్ శంకర్ అర్వపల్లి శ్రీరాములు ఏకే పాషా విమల ఎండి యూసుఫ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు చల్లటి జ్యూసులను పంపిణీ చేసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు మే 01:**
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం రోజున నారాయణగూడ వైఎంసి చౌరస్తాలో కార్మికులు ఎర్రటి ఎండలో ర్యాలీగా బయలుదేరిన దృశ్యం చూసి కార్మికులకు హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ చల్లటి జ్యూసులను పంపిణీ చేయడం జరిగింది.

## సమాచార భారతి ఆధ్వర్యంలో నారద జయంతి (జర్నలిస్టు దినోత్సవం) వేడుకలు నేడు...

**కరీంనగర్ వెలుతురు మే 01:**
సమాచార భారతి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని వాగేశ్వర్ డిగ్రీ , పీజీ కళాశాల కళాశాల(గీత భవన్ దగ్గర) లో ఉదయం 10:30 గంటలకు నారద జయంతి వేడుక (జర్నలిస్టు దినోత్సవం) ప్రోగ్రాం జరుగుతుందని సమాచార భారతి బాధ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఇట్టి ప్రోగ్రాంకు ముఖ్య వక్తగా తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముక్ జిన్నా సత్యనారాయణరెడ్డి, సమాచార భారతి ప్రతినిధి ,సీనియర్ జర్నలిస్ట్ కొంటు మల్లేశం లు హాజరవుతారని తెలిపారు.జగత్ కళ్యాణం కోసం తపించిన ప్రధమ విలేకరి, జర్నలిస్టు శ్రీ నారద మహర్షి జయంతిని జర్నలిస్టు దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా లో పనిచేస్తూ సమాజ శ్రేయోభిలాషులుగా పనిచేస్తున్న విలేకరులు, జర్నలిస్టు మిత్రులందరు ఇట్టి ప్రోగ్రాంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ద

## డంపు యార్డ్ తరలింపు కోసం అలకాపురి కాలనీవాసుల నిరసన ర్యాలీ...







**కరీంనగర్ వెలుతురు మే 01:**
డంపు యార్డ్ ను వెంటనే తరలించాలని డిమాండ్ కరీంనగర్ పట్టణం కోతి రాంపూర్ లోని అలకాపురి కాలనీ వాసులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఇట్టి ర్యాలీ ఎన్టీఆర్ విగ్రహం నుండి కోతిరాంపూర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఆటో నగర్ లో ఉన్న డంప్ యార్డ్ మా ప్రాంతానికి శాపంగా మారిందన్నారు . డంపు యార్డులో ప్లాస్టిక్, రబ్బర్ అంటించడం వలన రోజు వెలుబడే విష వాయువులతో చుట్టుపక్కన ఉన్న పది కాలనీల్లో చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీ మహిళలు శ్వాసకోశఇబ్బందులతో, చర్మ వ్యాధులతో నిరంతరం బాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాంపూర్ ప్రజల జీవనానికి సమస్యగా మారిన డంప్ యార్డ్ ను తక్షణం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నుండి తరలించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే. రేసైక్లింగ్ మెషిన్స్ ద్వారా పునరుత్పత్తి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మా బాధలను అర్థం చేసుకొని వెంటనే డంప్ యార్డ్ తొలగింపు కోసం తగిన చర్యలు చేపట్టాలని కోరారు. డంపు యార్డ్ తో తాము పడుతున్న ఇబ్బందులను, సమస్యలను , బాధలను పట్టించుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో అల్కాపురి కాలనీ ప్రజల తో పాటు పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి విద్యుత్ సెక్షన్ ఆఫీసులో ఘనంగా మేడే వేడుకలు...

- ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించిన సీనియర్ లైన్ మెన్ మల్లెపాకుల వెంకటయ్య...

**వెలుతురు, కడ్తాల్ 01మే :**



ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా తలకొండపల్లిలోని విద్యుత్ సెక్షన్ ఆఫీసులో 1104 యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 1104 యూనియన్ నాయకులు, సీనియర్ లైన్ మెన్ మల్లెపాకుల వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటేష్, విజయ్, వశ్య, శ్రీను, రామోజీ, శేఖర్, శివా నంద్, లాల్ కుమార్, నయుమ్, పరమేష్, చందు, నవీన్, సందీప్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై మత పెద్దలకు అవగాహన సదస్సులు"









**సంగారెడ్డి జిల్లా వెలుతురు మే 01:**
అక్షయ తృతీయ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) సంస్థ ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి అవగాహన కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని వైకుంటపురం, వెంకటేశ్వర ఆలయం, బ్రాహ్మణవాడలో నవరత్న హనుమాన్ మందిరం, తాళ్లపల్లి సమీపంలోని వట్టి ఆంజనేయ స్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో, రాంనగర్ లోని రామాలయంలో, నేతాజీ నగర్ లోని క్రైస్తవ చర్చిలో, బాలాజీ నగర్ లోని న్యూ జెరూసలేం చర్చిలో , హెచ్ఐజి రాజంపేట పరిధిలోని మసీదులో, వీరభద్ర నగర్ లోని మసీదులలో సంప్రదించి ఆయా పూజార్లు, చర్చ్ పాస్టర్స్, మసీదులలోని ఇమాములు, కాజాలకు బాల్య వివాహాలు-చట్టాలు, బాల్య వివాహం వలన కలిగే ఇబ్బందులకు సంబంధించిన విషయాల గురించి తెలియజేయడం జరిగింది.

అదేవిధంగా మందిర్, మజీద్ చర్చి సందర్శించినప్పుడు ఆయా భక్తులకు కూడా బాల్య వివాహాలు వాటి అనర్థాలు, సమస్యలు ఇబ్బందులు వీటన్నిటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి అవగాహన కార్యక్రమానికి ఆయా మతాల మత పెద్దలు అందరూ కూడా సంపూర్ణ సహకారం అందిస్తామని బాల్యవివాహాలు మా దృష్టికి వచ్చినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు సమాచారం అందించి ఇట్టి బాల్య వివాహాలను నిరోధించుటకు మా వంతు సహకారం అందిస్తామని తెలియజేశారు. అదేవిధంగా బాల బాలికలకు వారి భవిష్యత్తు నిమిత్తం కావలసినంత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే తద్వారా బాల్యవివాహాలను అరికట్టుటకు, వారి తల్లిదండ్రులకు కూడా బాల్య వివాహాల నిమిత్తము అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లయితే మనమందరం సమిష్టిగా ఇట్టి బాల్య వివాహాలను అరికట్టుటకు వీలవుతుందని తెలియజేశారు. కొన్ని సందర్భాలలో కుటుంబ పరిస్థితుల ప్రభావం వల్ల ఆయా తల్లిదండ్రులు తమ పిల్లలను కుటుంబ పోషణ నిమిత్తం పనికి పంపడం వల్ల వారు విద్యని కొనసాగించలేక తొందరలో వయసు నిండకముందే పెండ్లి చేసుకొనుటకు మొగ్గు చూపుతున్నారు అని తెలియజేయడం జరిగింది. కాబట్టి ఇట్టి బాల్యవివాహాలను నిరోధించడం, అరికట్టడం అనేది సమాజంలోని పౌరుని బాధ్యత కాబట్టి వారందరూ కూడా సమాజంలోని వారందరూ కూడా తమ తమ బాధ్యతగా భావించి బాల్యవివాహాలు జరుగుతున్నటువంటి విషయము చూసిన వారికి తెలిసిన వెంబడే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తమవంతు సహకారం అందించినట్లయితే ఇలాంటి బాల్య వివాహాలను నిరోధించుటకు, నిర్మూలించుటకు సాధ్యపడుతుందని









తెలియజేశారు. ఈ విధంగా సంగారెడ్డి జిల్లాలో స్కోప్ సంస్థ సిబ్బంది అయినటువంటి కొన్నింటి మానయ జిల్లా కోఆర్డినేటర్, రామా గౌడ్, సావిత్రి, సవిత పాల్గొని దాదాపుగా 235 మంది వరకు ఆయా గుడి దగ్గరకు వచ్చినప్పుడు వివిధ మత పెద్దలకు అవగాహన కార్యక్రమం జరిపించి విజయవంతం చేయడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం

- తీవ్ర ఇబ్బందుల్లో రైతాంగం
- రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి వెలుతురు మే 01:**
జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు విఫలం అయ్యారని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



ఆరోపించారు. గురువారం గోపాలపేట మండలం బుద్దారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును వెలిబుచ్చారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకోచ్చి పక్షం రోజులు కావస్తున్నా అధికారులు తూకాలు చేయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ పక్క మేఘాలు కమ్ముకుంటూ ఈదురు గాలులు వీస్తూ ఆకాల వర్షాలు కురవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా నాయకులు రైతే రాజు... రైతు లేనిదే రాజ్యం లేదని.. ఉపన్యాసాలు ఇస్తున్నట్లుగా అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేటప్పుడు అధికారులు ప్రతీ గింజ కొంటామని చెబుతుంటారని, కానీ అమలైనా దాఖలాలు లేవన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదని, గన్నీ బ్యాగుల కొరత ఉందని, కనీసం మంచినీటి సౌకర్యం కూడా కల్పించలేని దుస్థితిలో అధికారులు ఉన్నారని, కేంద్రాలను అధికారులు పరిశీలించిన సంఘటనలే లేవన్నారు. డీఎస్ఓ నిర్లక్ష్యం కారణంగానే ధాన్యం కొనుగోలు జరగడం లేదని, దీనిపై కలెక్టర్ గారు కలుగజేసుకుని రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుకు రేనట్ల మల్లేష్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, పెద్దమందడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, స్థానిక రైతులు రాములు, సత్యం గౌడ్, గురవయ్య, లక్ష్మీ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల్లో ఎల్లవేళలా పోరాడే తత్వం ఉండాలి

- ప్రతి విద్యార్థి ఓటమిని పాఠంగా స్వీకరించాలి
- మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు వెలుతురు మే 01:**



ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మునుగోడు నియోజకవర్గానికి చెందిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపి సన్మానించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, నాంపల్లి మండలాలలో గాంధీజీ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులకు ఉమ్మడి నల్గొండ జిల్లా మొదటి ర్యాంకులు వచ్చాయి..ఈ పాఠశాలలో చదివి 590/600 మార్కులు సాధించిన అమూల్య శ్రీ తో పాటు విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.. విద్యార్థిని విద్యార్థులకు శాలువాలు కప్పి అందజేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎల్లవేళలా పోరాడే తత్వం ఉండాలని, ఒకసారి తక్కువ మార్కులు వచ్చాయని కుంగిపోకుండా అనునిత్యం పోరాడుతూనే ఉండాలని, ప్రతి విద్యార్థి ఓటమిని పాఠంగా స్వీకరించాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటమి చెందానని ఇంట్లోనే కూర్చుంటే మళ్ళీ ఇప్పుడు ఎమ్మెల్యేగా తాను గెలిచే వాడిని కానని ఉదాహరిస్తూ తక్కువ మార్కులు వచ్చాయని ఎప్పుడు కూడా కుంగిపోవద్దని ముందు బాగా చదివి ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపాడు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాస్, గాంధీజీ స్కూల్ సిబ్బంది,ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు వెలుతురు మే 01:**
క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం మునుగోడు అధికారిక క్యాంప్ కార్యాలయంలో క్షయ వ్యాధి కి సంబంధించిన పోస్టర్ లను విడుదల చేసారు... ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి మరియు వివిధ శాఖల అధికారులు కూడా అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని, క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారు ఉచితంగా పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులను తీసుకొని పూర్తి కాలం పాటు వాడాలని.క్షయ వ్యాధి లేని నియోజకవర్గం గా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి మునుగోడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నర్మద, పిహెచ్ఎన్ మంగిభాయ్, ఎస్ టి ఎస్ అజయ్, ఎస్ టి ఎస్ సైదులు, యంపిహెచ్ఏ ధనమ్మ మరియు అధికారులు, ప్రజాప్రతినిధి లు తదితరులు పాల్గొన్నారు.



## బిసి కులగణన ఉద్యమానికి మద్దతుగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు

- పానగంటి విజయ్ గౌడ్
- రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెలంగాణ బిసి యువజన సంఘం



**హైదరాబాద్ వెలుతురు మే 01:**
దేశంలో నిర్వహించే జనాభా లెక్కల్లో భాగంగా కుల గణన కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో బీసీ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానగంటి విజయ్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్ట పరమైన ఎలాంటి చిక్కులు ఎదురుకాకుండా శాస్త్రీయ పద్ధతిలో దేశంలో కుల గణన పూర్తి చేసిన ఘనత తెలంగాణకు దక్కుతుందని, ఇది దేశానికి రోల్ మాడల్‌గా ఉంటుందని వారు ముఖ్యమంత్రి గారితో అన్నారు. తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసిన నేపథ్యంలో కేంద్రం బిసి కులగణ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెల్పడం సంతోషకరమైన పరిణామంగా వారు పేర్కొన్నారు. సామాజిక రిజర్వేషన్ల పై విధించిన 50%పరిమితిని ఎత్తివేసి తెలంగాణ లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచే విధంగా ఒత్తిడి తేవాలని ముఖ్యమంత్రి ని కోరారు.

# భారత్ కు బిగ్ రిలీఫ్



**న్యూఢిల్లీ, మే 1, ( వెలుతురు)**

అమెరికా భారత్‌పై విధించిన 26శాతం సుంకాలు తగ్గనున్నాయా..? గుడ్ న్యూస్ రానుందా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇందుకు సంబంధించి రెండు దేశాల మధ్య త్వరలోనే డీల్ కూడా కుదిరే అవకాశాలు ఉన్నాయి. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఇదే హింట్ ఇచ్చారు. భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. వందరోజుల పాలన పూర్తైన సందర్భంగా వైట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఒప్పందాన్ని ప్రస్తావించారు ట్రంప్. భారత్‌తో టారిఫ్ చర్చలు జరుగుతున్నాయని.. ఇటీవల ప్రధాని మోదీ అమెరికాకు వచ్చిన సమయంలో సుంకాలపై ఒక ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించామని తెలిపారు. త్వరలోనే అది కార్యరూపం దాలుస్తుందని భావిస్తున్నా అంటూ ట్రంప్ పేర్కొన్నారు.భారత్‌తో డీల్‌పై అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య టారిఫ్ చర్చల్లో పురోగతి కనిపిస్తోందన్నారు. దీనిపై త్వరలో ఢిల్లీ ఒక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇండియా లాంటి సానుకూలమైన దేశాలతో చర్చలు జరపడం సులభమన్నారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ లుట్నిక్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. తమ దగ్గర ఒక వాణిజ్య ఒప్పందం ఉందని, కానీ దానికి ఆ దేశ ప్రధాని, పార్లమెంటు ఆమోదం తెలపాలన్నారు. అయితే, అది భారత్‌తోనే అయి ఉండొచ్చని తెలుస్తోంది.ఇటీవల ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌ల మోత మోగించారు. అనంతరం 90 రోజుల పాటు ఈ సుంకాల అమలుకు అమెరికా విరామం ప్రకటించింది. ట్రంప్ విధించిన సుంకాలపై .. చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సైతం దిగాయి. అయితే, భారత్ మాత్రం భిన్నంగా ఆలోచించి.. ప్రతి సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి సారించి.. సఫలికృతమైంది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడ్డాయి. ఇరు దేశాల ప్రయోజనాలు.. పరిస్థితులకు అనుగుణంగా ఒప్పందం చేసుకునేలా దేశాధినేతలు అంగీకారం తెలిపారు. ఇదే సమయంలో సుంకాలపై కూడా చర్చలు తుది దశకు వచ్చినట్లు తెలుస్తోంది.

# రేవంత్ లక్ష్యం ఏమిటీ

**హైదరాబాద్, మే 1, ( వెలుతురు)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడైన కేసీఆర్‌పై సూటిగా ప్రశ్నలు సంధించారు. ప్రతిపక్ష నాయకుడిగా అన్ని సౌకర్యాలు, హోదాలు కల్పించినప్పటికీ, ఆయన బాధ్యతలను నిర్వర్తించకుండా ఫాంహౌస్‌లో విశ్రాంతి తీసుకోవడం ఎందుకని రేవంత్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షం బలంగా, చురుకుగా ఉండాలని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రజల సమస్యలపై గొంతు వినిపించకపోవడం, సభలో చురుకైన పాత్ర పోషించకపోవడం పట్ల రేవంత్ అసంతృప్తి వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ తన వ్యాఖ్యల్లో ప్రతిపక్ష నాయకుడి బాధ్యతలను గుర్తు చేస్తూ, ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు నాయకులు వారి దగ్గరకు వెళ్లి సమస్యలను అర్థం చేసుకోవాలని సూచించారు. "పిల్లల్ని పంపేందుకు మీరెందుకు ప్రతిపక్ష నాయకుడిగా ఉండాలి? పార్టీ అధ్యక్షుడిగా ఉండి ప్రజల కోసం ఎందుకు పనిచేయట్లేదు?" అని ఆయన ప్రశ్నించారు. రాజకీయ నాయకులు కేవలం అధికారం, ఆదాయం కోసం కాకుండా, ప్రజల సేవ కోసం పనిచేయాలని రేవంత్ పరోక్షంగా సూచించారు. ఈ వ్యాఖ్యలు ప్రతిపక్ష నాయకత్వంలో చోటుచేసుకున్న నిష్క్రియాత్మక వైఖరిని ఎత్తిచూపేలా ఉన్నాయి.రేవంత్ రెడ్డి తన విమర్శల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేశారు. ప్రతిపక్షం కేవలం విమర్శలకు పరిమితం కాకుండా, ప్రభుత్వ విధానాలను పరిశీలించి, ప్రజలకు అనుకూలమైన సూచనలు అందించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ ఈ బాధ్యత నుంచి తప్పుకోవడం వల్ల ప్రజల సమస్యలు సరిగా చర్చకు రావడం లేదని రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, ఆయన ప్రతిపక్షం చురుకైన పాత్ర పోషించాలని, అవసరమైతే ప్రభుత్వంతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న డైనమిక్స్‌ను సూచిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం నిష్క్రియంగా మారినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కేసీఆర్ శాసనసభలో చురుకుగా పాల్గొనకపోవడం, ప్రజల మధ్యకు వెళ్లకపోవడం వంటి అంశాలు బీఆర్ఎస్ పార్టీపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, రేవంత్ వ్యాఖ్యలు రాజకీయంగా కేసీఆర్‌ను ఒక కూడలిలో నిలబెట్టే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి.మరోవైపు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నట్లు ప్రకటిస్తోంది. ఈ సమయంలో ప్రతిపక్షం నిద్రాణస్థితిలో ఉండటం వల్ల ప్రభుత్వం తన విధానాలను మరింత బలంగా అమలు చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కేవలం విమర్శలకు పరిమితం కాకుండా, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం యొక్క బాధ్యతాయుతమైన పాత్రను గుర్తుచేసే విధంగా ఉన్నాయి. కేసీఆర్ ఈ పిలుపును స్వీకరించి, మరింత చురుకైన రాజకీయ పాత్ర పోషిస్తారా లేక ఈ విమర్శలను పట్టించుకోకుండా మౌనంగా ఉంటారా అనేది తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన అంశంగా మారింది.

# జేపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన...



**వెలుతురు, చారకొండ 01మే :**

ఇందిరమ్మ ఇండ్ల అబ్దిదారుల తుదిజాజితాను తయారు చేసే ప్రక్రియలో అధికారులు నిమగ్న మ్యారు. మండలంలోని జేపల్లి గ్రామపంచాయతీలో ఎంపీవో వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ...జేపల్లి గ్రామపం చాయతీ వ్యాప్తంగా 35 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపా రు. ఇండ్ల లబ్దిదారుల తుది జాబిత పారదర్శకంగా ఉండాలని అదికా రులకు సూచించారు. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా ఇల్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ యువ నా యకులు పవన్ నాయక్, మూడా వత్ శ్రీను, వరికుప్పల తిరుపత య్య, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి 4 నెలలకు ఒక కమిషనర్...

## ఇదేం పాలనా... గ్రేటర్ హస్తవ్యస్తం

**హైదరాబాద్, మే 1, ( వెలుతురు)**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్...దేశంలోనే పెద్ద కార్పొరేషన్లలో ఒకటి. వేలాది కోట్ల రూపాయల బడ్జెట్. కోటి మందికి పైగా జనాభా. అలాంటి కార్పొరేషన్ లో పథకాలు అమలు చేయాలన్నా.. ప్రాజెక్టులు టేకప్ చేయాలన్నా..పనులు-ప్రాధాన్యతలు-అవసరాలను బట్టి చేపట్టాలన్నా వాటిపై ఉన్నతాధికారులకు సరైన అవగాహన ఉండాలి.16నెలల్లో నలుగురు కమిషనర్లు.. ఇదీ మన జీహెచ్ఎంసీ పరిస్థితి అన్న టాక్ తెలంగాణ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. హైదరాబాద్ నగరాభివృద్ధికి జీహెచ్ఎంసీ అనేది గుండెకాయ లాంటిది. అలాంటి జీహెచ్ఎంసీలో పట్టుమని 16నెలలు కూడా కాలేదు. అప్పుడే నలుగురు కమిషనర్లు మారారు. దీంతో నగరాభివ్రుద్ధి కొంత కుంటుపడుతోందన్న టాక్ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. ఎందుకంటే జీహెచ్ఎంసీ 625 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన భారీ లోకల్ బాడీ. చావు పుట్టుకల లెక్కల నుండి మొదలుకొని వేలాది కోట్ల రూపాయల ప్రాజెక్టుల టేకప్ వరకు అనేక పనులు సిటిజన్స్ కు చేసి పెట్టాల్సిన సంస్థ.ఇలాంటి ముఖ్యమైన గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పోస్ట్ అంటే అంత ఆషామాషి కాదు. ఉదయం పారిశుద్ధ్యం నుండి మొదలుకొని రాత్రి స్ట్రీట్ లైట్స్ వరకు పనులన్నింటినీ చక్కబెట్టాలి. ఇలాంటి ముఖ్యమైన కార్పొరేషన్ లో అన్ని పనులను అధికారులతో సమన్వయంతో కలిసి ముందుకు తీసుకెళ్లాలి. ఒక్కమాటలో చెప్పాలంటే బల్దియా బాస్..ఆల్ ఇన్ వన్ అని చెప్పాలి. అయితే జీహెచ్ఎంసీకి వస్తున్న అధికారులు ముచ్చటగా మూడు-నాలుగు నెలలు కాకముందే సీటు మారడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.2023 సాధారణ ఎన్నికల కంటే కొద్ది నెలల ముందే జీహెచ్ఎంసీకమిషనర్ గా వచ్చిన రోనాల్డ్ రోస్ ను ఎన్నికలు పూర్తైన తర్వాత ఏడు నెలల్లోనే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. ఆ స్థానంలో అమ్రపాలి కాటానుగా నియమించింది. రెండు నెలలు ఇంచార్జిగా కొనసాగించి ఆ తర్వాత పూర్తిస్థాయిలో మరో రెండు నెలలు అవకాశం కల్పించింది.అమ్రపాలి కేవలం 4 నెలలు మాత్రమేజీహెచ్ఎంసీ కమిషనర్ గా పనిచేశారు. ఆ తర్వాత ఆమె ఏపీకి వెళ్లిపోవడంతో ఆమె స్థానంలో ఇలంబర్తిని గ్రేటర్ కమిషనర్ గా నియమించింది ప్రభుత్వం. జీహెచ్ఎంసీలో రిపోర్టు చేసే కంటే ముందే జార?ండ్ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల కమిషన్ కేటాయించడంతో ఝార?ండ్ నుండే నెల రోజులపాటు గ్రేటర్ పరిస్థితిని చక్కబెట్టారు జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఉన్న ఇలంబర్తి. 2024 నవంబర్ 14 నుండి పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకున్న ఇలంబర్తి..కేవలం 5 నెలల్లోనే మళ్లీ ట్రాన్స్ ఫర్ అయ్యారు. ఇప్పుడు ఇలంబర్తి స్థానంలో ప్రభుత్వం ఆర్ వి కర్ణన్ నుజీహెచ్ఎంసీ నూతన బాస్ గా నియమించింది.జీహెచ్ఎంసీపై పట్టు సాధిస్తున్న తరుణంలో ఈ విధంగా 4నెలలోకోసారి కమిషనర్లను మార్చడంతో పాలన గాడి తప్పుతుందన్న వాదనలు గ్రేటర్లో వినిపిస్తున్నాయి. మొదట్లో రోనాల్డ్ రోస్ జిహెచ్ఎంసిపై పట్టు సాధించి అనేక పనులను వేగంగా కంప్లీట్ చేసే తరుణంలోనే ఆయన ట్రాన్స్ ఫర్ కాగా.. తాజాగా ఇలంబర్తి కూడా బదిలీ కావడం చూస్తుంటే బల్దియా పాలన ఏడాది కాలంగా మూడు అడుగులు ముందుకు రెండు అడుగులు వెనక్కి అన్న చందంగా తయారైందిఇటీవల కాలంలో జిహెచ్ఎంసిలోని అనేక అక్రమాలపై ఫోకస్ చేశారు ఇలంబర్తి. ఉన్నతాధికారులందరూ పనుల్లో ఉండేటట్లు ఆయా విభాగాల్లో ఉన్న లోపాలను గుర్తించి వేగంగా సిటిజన్స్ కు సేవలు అందేలా ఆదేశాలు జారీ చేశారు. ఒక్కొక్క విభాగంలోని లోపాలను గుర్తించి వాటిలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణలు కూడా చేయించారు. ఇంజనీరింగ్ విభాగంలో పలు సర్కిళ్లలో పనులు కాకుండానే బిల్లులు చెల్లించారన్న ఆరోపణలపై విచారణ జరిపించారు.అందులో కొన్ని అంశాల్లో అక్రమాలు జరిగినట్లు గుర్తించిన కమిషనర్..చర్యలకు ఉపక్రమించే తరుణంలోనే తాజాగా ట్రాన్స్ ఫర్ అయ్యారు. బర్త్ అండ్ డెత్..మలేరియా విభాగంలో కూడా విజిలెన్స్ ఎంక్వైరీ చేయించి ప్రాథమికంగా కొన్ని చర్యలు తీసుకున్నారు. ఇక పన్నుల వసూళ్లలోనూ..ఫిర్యాదులు అందడంతో వాటిని కూడా పరిష్కరించి వ్యవస్థను గాడిన పెట్టారు ఇలంబర్తి. అందువల్లే ఈ ఏడాది 2వేల,40 కోట్ల రూపాయల ఆస్తి పన్నును వసూలు చేసి రికార్డును క్రియేటర్ చేసింది జీహెచ్ఎంసీ.రోనాల్డ్ రోస్, అమ్రపాలి.. తాజాగా ఇలంబర్తి..జీహెచ్ ఎంసీ కమిషనర్లుగా పాలనపై ఫోకస్ పెట్టి తమదైన ముద్ర వేసే సమయంలోనే వారిని మార్చి వేస్తుండడం కారణంగా బల్దియా పాలన గాడిన పరిస్థితి లేకుండా పోయింది. అయితే ఇలా వరుసగా కమిషనర్లు మారడం వెనుక ప్రజాప్రతినిధుల హస్తం ఉందన్న చర్చ సాగుతోంది. మరి ఇప్పటివరకు మారిన ముగ్గురు అధికారులు కూడా ముక్కుసూటిగా వ్యవహరిస్తారన్న పేరుంది. జీహెచ్ఎంసి మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇలా ఎవరు చెప్పినా ఎన్ని ఒత్తిళ్లు చేసినా నిబంధనల ప్రకారమే వీరంతా నడుచుకున్నారు.




మేయర్ కార్యాలయంలో పనిచేసే రిటైర్డ్ ఉద్యోగుల ఎక్స్ టెన్షన్ విషయంలోనూ లిమిట్ కు మించి చేసిన బిల్లుల చెల్లింపుల్లోనూ కమిషనర్లందరూ చాలా స్ట్రిక్ట్ గా వ్యవహరించారని బల్దియాలో టాక్. ఇక ఉద్యోగుల ట్రాన్స్ ఫర్స్ విషయంలోనూ నిబంధనలు పాటించని నిర్మాణాల ఆక్యుపెన్సీవ్ సర్టిఫికెట్ల జారీ చేసే విషయంలోనూ నగర ప్రజా ప్రతినిధుల మాటలు భే ఖాతరు చేశారన్న వాదనలు ఉన్నాయి. మేయర్ కార్యాలయంతో పాటు ప్రజా ప్రతినిధుల విషయంలో కొనసాగిన గ్యాప్ వల్లే కమిషనర్లు మారుతున్నారా అనే అంశానికి బల్దియా ప్రధాన కార్యాలయంలో అవుననే సమాధానం వస్తుందన్న టాక్ విన్పిస్తోంది.అయితే త్వరలోనే జీహెచ్ఎంసీకి ఎన్నికలు జరగబోతున్నాయి. ఇలాంటి సమయంలో ముక్కుసూటిగా ఉండే ఇలంబర్తిని ట్రాన్స్ ఫర్ చేసి.. ఆర్వీ కర్ణన్ ను నూతన కమిషనర్ గా నియమించడం వెనుక ఏదో మర్మం ఉందనే చర్చ జోరుగా సాగుతోంది.

# ఆపరేషన్ లోకల్ లో కమలం

**హైదరాబాద్,మే 1, ( వెలుతురు)**

రాజకీయాల్లో ఇప్పటి వరకూ ఓ లెక్క, ఇప్పటి నుంచి మరో లెక్క అంటోంది బీజేపీ. లెక్కలు మారబోతున్నాయని ప్రత్యర్థులకు హెచ్చరిక సైరన్ చేస్తోంది. అధికారం దిశగా సరికొత్త వ్యూహాలకు పదునుపెడుతూ ముందుకు సాగుదాం అంటోంది బిజెపి అదిష్టానం. కేవలం మాటలు మాత్రమే కాదు, ఇప్పటికే ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు సంకేతాలందుతున్నాయి.తెలంగాణలో గతంతో పోల్చితే బిజెపి బాగా బలపడింది. ఒక్కమాటలో చెప్పాలంటే రాష్ట్ర రాజకీయాల్లో అధికార కాంగ్రెస్ తరువాత తామే అంటూ ఆ పార్టీ నేతలు మాంచి జోష్ మీదున్నారు. ప్రభుత్వంపై విమర్శలు, హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నిల్లో మతం కార్డు ప్రయోగించడం అందులో భాగమే అంటున్నారు. ఇలా రాష్ట్ర రాజకీయాల్లో బిజెపి నేతలు జోరు పెంచుతున్నారు.తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి అధికారం కోసం ఉవ్విల్లూరుతున్న బిజెపి అధిష్టానానికి మాత్రం ఆ కల నెరవేరడం లేదు. కలగానే మిగులుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల తరువాత నుంచి బిజెపి లెక్క మారింది. అదృష్టం జస్ట్ ఒక్క అడుగు దూరంలోనే ఉందని నాయకత్వం నమ్ముతోంది. తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయం, ఈసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యం అనే ధీమాలో ఉన్నారు బిజెపి నేతలు.ఈసారి కేవలం మాటలు చెప్పడం కాదు, చేతల్లో చూపించాలని అధిష్టానం సీరియస్‌గా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఎన్నికలకు చాలా టైం ఉంది, ఇప్పుడే ఎందుకంత తొందర అనుకుని వదిలేస్తే కుదరదు. ఇప్పటి నుంచి జనంలోకి వెళ్లాలి. పార్టీ క్యాడర్‌ను మరింత బలోపేతం చేసుకోవాలి. బలం, బలగం చేజారకుండా చేయడంతోపాటు బలహీనతలపై అందకంటే ఎక్కువ శ్రద్ధపెట్టాలని కేంద్ర పెద్దలు భావించారు. అందుకే తెలంగాణలో ఇప్పటి నుంచే ఆపరేషన్ లోకల్ మొదలు పెట్టాలని ఆదేశించినట్టు తెలుస్తోంది. ఈ ఆపరేషన్ లోకల్‌లో భాగంగా తెలంగాణలోని జిల్లాల వారీగా పార్టీ బలాలు, బలహీనతలు గుర్తించే బాధ్యతను కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి అప్పగించినట్లుగా సమాచారం. ముఖ్యంగా ఖమ్మం,వరంగల్ , నల్గండ జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఫిక్సయ్యారట కేంద్రపెద్దలు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ జిల్లాలోనే పార్టీ బలహీనంగా ఉందని రాష్ట్ర నాయకత్వంతోపాటు, కేంద్రం సైతం ఓ క్లారిటీకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మూడు జిల్లాల్లో పార్టీ బలాలు ,బలహీనతలు వెంటనే గుర్తించాలి. స్థానిక సమస్యలపై పోరాటం చేసేందుకు కార్యచరణ రూపొందించాలి. ఇతర పార్టీల నుంచి సమర్ధులైన నాయకులను ఆకర్షించాలి.



పార్టీలో చేరికలపై ప్రత్యేక దృష్టిపెట్టి ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని కదిలించేలా నిరసనలు, ఆందోళనలు చేసేందుకు బిజెపి నేతలు సిద్దమైనట్లు తెలుస్తోంది. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ఇప్పటికే ఏర్పడ్డ బూత్ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీల ఎన్నికపై మరోసారి క్రాస్ చెక్ చేసేందుకు ఇన్ ఛార్జ్ లను అధిష్టానం నియమించినట్లు తెలుస్తోంది. క్యాడర్‌ను ఉత్తేజపరిచే కార్యక్రమాలతోపాటు, ఆర్ ఎస్ ఎస్, విహెచ్పీ వంటి సంఘ్ పరివార్ సంస్థలతో కలసి ప్రజాసమస్యలపై పోరాటం చేయడం ద్వారా లోకల్ గా ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తోంది. ఇలా ఓ వైపు ఈ జిల్లాలో నిర్మాణాత్మకంగా కార్యకర్తలను తయారు చేసుకోవడంతోపాటు, ప్రభుత్వం చేపట్టే ప్రజావ్యతిరేక విధానాలపై జనాన్ని సంఘటితం చేయడం, వారికి మద్దతుగా పోరాడుతూ బీజేపీ అంటే లోకల్, లోకల్ అంటే బిజెపి అనేలా ఇప్పటి నుంచి ప్రజలకు మరింత దగ్గరవ్వాలని భావిస్తోంది. ఇలా ఆపరేషన్ లోకల్ పై దృష్టిపెట్టడం ద్వారా అధికారం చేతి నుంచి కమలం వశం చేసుకొచ్చనే మాస్టర్ ప్లాన్‌తో తెలంగాణలో బీజెపి వ్యూహాత్మకంగా దూసుకోపోతోంది.

# ఆయుర్వేదంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

**హైదరాబాద్, మే 1, ( వెలుతురు)**

భారత హెల్త్ కేర్ రంగం అద్భుతమైన పురోగతి సాధిస్తోంది. ఆధునిక సాంకేతికకు మూలికా, ఆయుర్వేద నివారణలను మిళితం చేయడం చేయడం ద్వారా మెరుగైన చికిత్స అందించడానికి, సంప్రదాయ, ఆయుర్వేదంతో కొత్త మందులు అందించడానికి అవకాశం ఏర్పడుతోదరి. భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తు వేగంగా అభివృద్ధి చెందుతోంది. వ్యాధి నిర్ధారణ, నివారణ, ఆవిష్కరణ, పరిశోధన ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. పతంజలి రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, డాబర్ ఇండియా లిమిటెడ్ తో పాటు సన్ హెర్బల్స్ వంటి దేశంలోని అనేక కంపెనీలు, సంస్థలు ఆయుర్వేద మందుల కోసం క్లినికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నాయి. ఆరోగ్య సంరక్షణ మందుల తయారీలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆయుష్మాన్ భారత్ , డిజిటల్ హెల్త్ మిషన్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలు గ్రామీణ , పట్టణ ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ సేవలకు అవకాశాలను పెంచాయి.భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తు ఆవిష్కరణ , పరిశోధన ద్వారా వేగంగా మారుతోంది. దేశంలోని టెలిమెడిసిన్ , ఇ-సంజీవని వంటి వేదికలు మారుమూల రోగులకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నాయి. వారి ఆరోగ్యాలను కాపాడుతున్నాయి. సాంకేతిక అభివృద్ధి, కృత్రిమ మేధస్సు, బయోటెక్నాలజీ , డిజిటల్ ఆరోగ్య పరిష్కారాల ద్వారా, దేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ సామాన్య ప్రజలకూ అందుబాటులోకి వస్తోంది. తక్కువ ధరల్లోనే ప్రభావవంతమైన వైద్యం అందుతోందది. క్షయ, ఊపిరితిత్తుల వ్యాధులను ముందస్తుగా గుర్తించడానికి అనుమతించే ఎక్స్-రేలు , సీటీ స్కాన్‌లను విశ్లేషించడానికి AI ని ఉపయోగిస్తున్నారు. టెలిమెడిసిన్‌లో ప్రాక్టో , 1mg వంటి ప్లాట్‌ఫామ్‌లు గ్రామీణ ప్రాంతాల్లో కూడా మంచి



వైద్యులను సంప్రదించగలిగేలా చేస్తున్నాయి. పతంజలి పరిశోధనా సంస్థ (PRI)లోని 500 మందికి పైగా శాస్త్రవేత్తలు ఆయుర్వేదాన్ని ఆధునిక వైద్య శాస్త్రంతో కలిపి పరిశోధనలు చేస్తున్నారు. ఔషధాలను అభివృద్ధి చేస్తున్నారని కంపెనీ చెబుతోంది. పతంజలి టెలిమెడిసిన్ చొరవ , మూలికా ఉత్పత్తులు భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ధరకు, అ ఆరోగ్య సంరక్షణ సేవలను అందుబాటులోకి తీసుకెళ్తున్నాయని పతంజలి తెలిపింది. పర్యావరణ అనుకూల ఉత్పత్తులు , సేంద్రీయ వ్యవసాయం ఇప్పుడు దేశంలో టెండ్రగా మారింది. "మా పరిశోధన పెట్టుబడి ఆయుర్వేదాన్ని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంలో ముఖ్యమైన పాత్ర పోషించాయి. పతంజలి చేసిన ఈ ప్రయత్నం ఆరోగ్య సంరక్షణ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా, ప్రపంచ వేదికపై భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రముఖంగా నిలబెడుతోంది." అని పతంజలి తెలిపింది.

## జగన్ రాబందుల పార్టీ అధ్యక్షుడు: నిమ్మల




**అమరావతి, మే1( వెలుతురు ):**
మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైసిపికి కాదు రాబందుల పార్టీకి అధ్యక్షుడని ఎపి జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ప్రకృతి విపత్తు వల్ల జరిగిన ప్రమాదాన్నీ రాజకీయం చేస్తారా? అని నిమ్మల ప్రశ్నించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో నిమ్మల పర్యటించారు. మన రైతు– మన రామానాయుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బారికేడ్లు, పరదాలు, ముందస్తు అరెస్టులతో నాటి జగన్ పాలన సాగిందని మండిపడ్డారు. రాజధాని పునర్నిర్మాణం..రేపటి రోజు దేశ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. రైతుల త్యాగంతో, ప్రతి పౌరుడు గర్వించేలా రాజధాని నిర్మాణం జరుగుతుందని రామానాయుడు పేర్కొన్నారు.

## మామిడికాయల వ్యాపారి దారుణ హత్య

**తిరుపతి, మే1( వెలుతురు ):**
తిరుపతి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. పాకాల మండలం దామలచెరువులో మామిడి కాయల వ్యాపారి హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని దుండగులు ఆయనపై తీవ్రంగా దాడి చేసి హత్య చేశారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మామిడి కాయల వ్యాపారి సత్రాల అశోక్ పై దుండగులు రాయితో తీవ్రంగా దాడి చేసి హతమార్చారు. అనంతరం అతని వద్దనున్న బంగారం అపహరించుకొని పోయారు. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఈ దారుణమైన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మేడే స్ఫూర్తితో పోరాటం చేద్దాం

- **విద్యుత్ ఉద్యోగుల యూనియన్ నేతల పిలుపు**

**విజయనగరం, మే1( వెలుతురు ):**
పోరాట దినం మేడే స్ఫూర్తితో విద్యుత్ ఉద్యోగులు హక్కులు,సమస్యలపై పోరాడదామని అందుకు విద్యుత్ ఉద్యోగులు సిద్ధం కావాలని విద్యుత్ ఉద్యోగులు యూనియన్ లక్ష్మణరావు, ప్రసాదరావు, రాజేంద్ర ప్రసాద్‌లు పిలుపునిచ్చారు. గురువారం యూనియన్ కార్యాలయంలో జెండాను సీనియర్ నాయకులు ప్రసాదరావు ఆవిష్కరించారు. అనంతరం విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద విద్యుత్ శాఖ సూపరెండెంట్ ఇంజినీర్ మువ్వల లక్ష్మణరావు జెండాను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు– చేసిన మజ్జిగ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేడే అంటే కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు దినోత్సవం అన్నారు. నాటి కార్మికులు పోరాట ఫలితంగా అనేక హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు.నేడు అదే స్ఫూర్తితో హక్కులు, పీఆర్సీ వంటి సమస్యలపై పోరాడదామని అందుకు ఉద్యోగులు సిద్ధం కావాలని కోరారు. హక్కులు కాపాడుకోవడం అనేది మన బాధ్యత అన్నారు. నా పరిధిలో ఏ సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. అదే విధంగా శాఖ పరంగా ప్రజలకు అందించే సేవల్లో ఉద్యోగుకు ఇదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. కార్యక్రమంలో రూరల్ ఈ ఈ సురేష్ బాబు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెనన్షన్లతో సామాజిక భద్రత

- **ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి వెల్లడి**

**విజయవాడ, మే1( వెలుతురు ):**
పేదలకు ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత ఏర్పడుతోందని.. పేదల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు, శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్నట్లు– రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ , ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా గురువారం సీసీఎల్ఏ జయలక్ష్మి అధికారులతో కలిసి విజయవాడ తూర్పు నియోజకవర్గం, వార్డు సచివాలయం–82 పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న పక్రియను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తం సరైనవిధంగా అందుతుందా.. లేదా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వార్డు సచివాలయం పరిధిలో 294 పెన్షన్లు ఉండగా.. ఎం.శ్రీను, బి.భూలక్ష్మి (దివ్యాంగ పెన్షన్లు), వై.వెంకటేశ్వరమ్మ, దుర్గా భవాని (విడో పెన్షన్లు)లకు పెన్షన్లు అందించే పక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జి.జయలక్ష్మి మాట్లాడుతూ అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు– తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నియోజకవర్గాలు, మండలస్థాయి అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణతో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం జరుగుతోందని తెలిపారు. సీసీఎల్ఏ వెంట యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## పలకరిస్తూ..పెషన్లు పంచిన కలెక్టర్

**విజయవాడ, మే1( వెలుతురు ):**



ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలోని రామలింగేశ్వరనగర్‌లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్దాయనా బాగున్నారా.. పెన్షన్ సమయానికి అందుతోందా?, ఆరోగ్యం ఎలా ఉంది? ఎవరైనా మిమ్మల్ని డబ్బులు డిమాండ్ చేస్తున్నారా? అంటూ లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 2,28,388 పెన్షన్లకు రూ. 98.14 కోట్లు– మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలకు అనుగుణంగా సమాజం నుంచి పేదరికాన్ని దూరం చేయడం, నూరు శాతం అక్షరాస్యత, తలసరి ఆదాయాన్ని గణనీయంగా పెంచడం, ప్రతి కుటు–ంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త వచ్చేలా ప్రోత్సహించడం.. ఇలా పూర్తిస్థాయిలో పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకుంటు–న్నట్లు– తెలిపారు. ఇదే సమయంలో ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి నిధులు ఎలా

**విజయవాడ, మే1( వెలుతురు ):**




ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను రూ. 77,249.15 వేల కోట్లు అంచనాతో చేపట్టినట్లుగా ప్రభుత్వం చెబుతోంది.ఒకవైపు లోటు బడ్జెట్.. మరోవైపు అప్పుల భారం ఉన్నప్పటికీ రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేస్తామంటోంది.మరి ఇన్ని వేల కోట్ల రూపాయల నిధులు ఏపీ ప్రభుత్వం ఎక్కడి నుంచి తెస్తుంది?అమరావతి నిర్మాణ పనులకు నిధులు ఎక్కడి నుంచి వస్తాయి?నిధులు ఎలా తెస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది?ఇప్పుడు చేపట్టనున్న అమరావతి పునర్నిర్మాణ పనులలో భాగంగా మొత్తం 100 పనులను రూ.77,249 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నట్లుగా రాష్ట్ర మంత్రి నారాయణ చెప్పారు."వరల్డ్ బ్యాంకు, ఏడీబీ చెరో రూ. 6,700 కోట్లు చొప్పున రూ.13,400 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించాయి. కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకు రూ. 5వేల కోట్లు ఇస్తోంది" అని వివరించారు.వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నుంచి వచ్చిన మొత్తంతో పాటు కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ కలుపుకొని ఈ ఏడాది ఏప్రిల్ 1న రూ.4,285 కోట్లు ఏపీకి అందాయని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.ఇవి కాకుండా హడ్కో నుంచి రూ.11వేల కోట్లు రుణంగా తీసుకోనుంది ఏపీ ప్రభుత్వం. ఇందుకు సంబంధించి సమ్మతి లేఖ (లెటర్ ఆఫ్ కన్సెంట్)ను తమ ప్రభుత్వం అందించిందని చెప్పారు నారాయణ.'బ్యాంకులు, ఫండింగ్ ఏజెన్సీల నుంచి తీసుకోగా.. మిగిలిన నిధులను భూములు మార్ట్‌గేజ్ చేయడం, విక్రయాలు, లీజుకు ఇవ్వడం ద్వారా సేకరించబోతున్నాం" అని నారాయణ చెప్పారు.వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నుంచి వస్తున్న రుణ భారం పరోక్షంగానో, ప్రత్యక్షంగానో ఏపీ ప్రజలపై పడే వీలుందని విజయవాడకు చెందిన ఆర్థిక శాస్త్ర నిపుణుడు ఒకరు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తన బ్యాలెన్స్ షీట్‌లోకి ఈ రుణాలను తీసుకుంటేనే ఏపీ భారం తగ్గుతుందని వివరించారు.అలాగే, 'మల్టీలేటరల్ లోన్ అసిస్టెన్స్' పేరుతో అమరావతి నిర్మాణానికి అప్పులు ఇస్తున్నామని చెబుతోంది కేంద్ర ప్రభుత్వం. వివిధ సంస్థలు లేదా బ్యాంకుల నుంచి ఈ రుణాలు ఏపీకి అందనున్నాయి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని అవసరాన్ని గుర్తించి, మల్టీలేటరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల ద్వారా ప్రత్యేక ఆర్థిక సాయం అందేందుకు ఏర్పాట్లు చేస్తాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.15 వేల కోట్లు సమకూరుస్తాం. వచ్చే సంవత్సరాల్లోనూ అదనపు నిధులు సమకూరుస్తాం' అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.ఈ రూ.15 వేల కోట్లు గ్రాంటా, లేక రుణమా అనేది ఆ ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. కానీ, ఆ రూ.15 వేల కోట్లతో పాటు చాలా వరకూ రుణాలు, రాష్ట్ర ప్రభుత్వానికి అందేలా కేంద్రం ఫెసిలిటేట్ చేస్తుందని, వాటితో పాటుగా కొంత గ్రాంటు కూడా ఉంటుందని తర్వాతి పరిణామాల్లో పలు ప్రకటనల ద్వారా స్థూలంగా తేలింది.ఏపీ పునర్విభజన చట్టం సెక్షన్ 94(3) ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి అవసరమైన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందించాలనే నిబంధన ఉంది.ప్రకారం, ఇప్పటివరకు "స్పెషల్ అసిస్టెన్స్ (గ్రాంట్లు)" రూపంలో ఏపీ రాజధాని ప్రాంతంలో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి రూ.2,500 కోట్లు ఇచ్చినట్లు కేంద్రం చెబుతోంది. ఈ ఏడాది మార్చిలో లోక్ సభలో తిరుపతి ఎంపీ గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి దీనిపై లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.అమరావతి కోసం చేసే అప్పులు ఏపీ తీసుకునే రెగ్యులర్ రుణ పరిమితి (సీలింగ్) కిందకు రావని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అలాగే, వరల్డ్ బ్యాంకు రుణానికి ఈ ఏడాది జనవరి 22 నుంచి, ఏడీబీ ఇచ్చే అప్పులకు ఫిబ్రవరి 10 నుంచి లోన్ టర్మ్ మొదలైందని కేంద్రం చెప్పింది.తాజాగా ప్రాజెక్టు ఖర్చులో పది శాతం మించకుండా (గరిష్ఠంగా రూ.1500 కోట్లు) 'స్పెషల్ అసిస్టెన్స్' కింద ఇవ్వనున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కేంద్ర ప్రభుత్వం గ్రాంటు కింద రూ.1,560 కోట్లు ఇస్తోందని ఏపీ మంత్రి నారాయణ చెప్పారు.వరల్డ్ బ్యాంకు, ఏడీబీ, హడ్కో.. ఇలా వివిధ సంస్థల నుంచి తీసుకువస్తున్న అప్పులతో అంతిమంగా ప్రజలపైనే భారం పడుతుందని ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు చెప్పారు."స్పెషల్ అసిస్టెన్స్ పేరుతో డబ్బులు ఇస్తున్నామని అంటున్నారు. వాటిని సీఆర్డీఏనే చెల్లించాలి. అది కాకపోతే రాష్ట్ర ప్రభుత్వం కట్టాలి. రాష్ట్రం కట్టకపోతే కేంద్రంపై భారం పడుతుంది. కానీ, కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఆంధ్రప్రదేశ్ నుంచే రికవరీ చేస్తుంది" అని ఆయన వివరించారు.అయితే, దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ, ప్రజలపై ఒక్క రూపాయి భారం పడకుండా అమరావతి నిర్మిస్తున్నామన్నారు."గతంలో ల్యాండ్ పూలింగ్‌లో సేకరించిన భూమిలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కూడా ఇచ్చేశాం. అవి పోగా, సీఆర్డీయేకి 4 వేల ఎకరాల భూమి మిగులుతుంది. ఆ 4 వేల ఎకరాలను భవిష్యత్తులో వేలం వేసి, రాజధాని నిర్మాణానికి వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, హడ్కో వంటి సంస్థల నుంచి తీసుకున్న రుణాలు చెల్లించేలా ప్రణాళికలు వేశాం" అని బీబీసీ ఇంటర్వ్యూలో మంత్రి నారాయణ చెప్పారు."అమరావతి అనేది సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా నగరాన్ని నిర్మిస్తున్నాం" అని ప్రకటిస్తూ వస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.ఈ ఆర్థిక సంవత్సరం (2025–26) బడ్జెట్లో అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.6 వేల కోట్లు ప్రతిపాదించింది ఏపీ ప్రభుత్వం. ఇది ప్రతిపాదనే తప్ప కేటాయింపు కాదు.

ఏపీ బడ్జెట్‌లో గత పదేళ్లగా అమరావతికి జరిగిన నిధుల కేటాయింపులు పరిశీలిస్తే..

2015–16 బడ్జెట్ – రూ.3,168 కోట్లు
2016–17 – రూ.1,500 కోట్లు
2017–18 – రూ.1,061 కోట్లు
2018–19– రూ.1,000 కోట్లు

2019లో జగన్ ప్రభుత్వ హయాంలో జులైలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.500 కోట్లు మాత్రమే కేటాయించారు.అనంతరం, మూడు రాజధానుల విధానాన్ని తెరపైకి తీసుకొచ్చి వైసీపీ ప్రభుత్వం అమరావతిని పక్కనబెట్టింది. ఆ తర్వాత నిధుల కేటాయింపు జరగలేదు.మరోవైపు, 2025–26 బడ్జెట్‌లో రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లుగా ఉంటుందని సభకు చెప్పారు ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.ఆంధ్రప్రదేశ్‌కు ఈ ఏడాది మార్చి 31నాటికి రూ.5,62,557 కోట్లు అప్పు ఉందని మార్చి 25న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంజక్ చౌదరి చెప్పారు.టీడీపీ ప్రభుత్వం 2019లో దిగేపోయే సమయానికి రూ.39,875 కోట్ల విలువైన పనులు నిర్మాణదశలో ఉన్నాయని అప్పట్లో సీఆర్డీఏ అధికారి ఒకరు చెప్పారని పేర్కొంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుడు జులైలో అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై శ్వేతపత్రం విడుదల చేసింది.ప్రకారం, 2019కి ముందు ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు, రోడ్లు, ఇతరత్రా మౌలిక వసతుల కోసం రూ.51,687 కోట్లు అవసరమని అంచనా వేసింది.ఇటీవల విలేఖరులతో మాట్లాడుతూ, 2014–19 మధ్య దాదాపు రూ.5 వేల కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి పి.నారాయణ చెప్పారు.అయితే, 2019కి ముందు రూ.51 వేల కోట్లతో అంచనాలు వేసిన ప్రభుత్వం, కేవలం 5 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్న విమర్శలు కూడా వచ్చాయి."అప్పటి ఖర్చులతో పోల్చితే భవనాలు, ఇతరత్రా వసతులకు సంబంధించి నిర్మాణ వ్యయం రూ.12,392 కోట్లకు పెరిగింది" అని సీఆర్డీఏ తెలిపింది.ఇందులో ఐకానిక్ టవర్ల నిర్మాణం 2018లో అంచనా వ్యయం రూ.2271.14 కోట్లుగా ఉండేది. ప్రస్తుతం అంచనా వ్యయం రూ.4,688 కోట్లకు పెంచింది.మరోవైపు, తాజాగా అసెంబ్లీ భవన నిర్మాణం రూ.590 కోట్లు అంచనా కాగా.. 4.48 శాతం ఎక్సెస్ తో ఎల్ అండ్ టీ సంస్థకు రూ.617 కోట్లకు పనులు అప్పగించింది.హైకోర్టు భవన నిర్మాణానికి రూ.750 కోట్లు అంచనా వ్యయం కాగా, 4.52 శాతం ఎక్కువకు రూ.786 కోట్లకు ఎన్సీసీ సంస్థకు పనులు అప్పగించింది.

# హైవే ప్రాజెక్టులకు అడుగడుగునా అడ్డంకులు

## భూసేకరణలో ప్రధాన ఇబ్బందులు..

**హైదరాబాద్, మే1( వెలుతురు ):**
రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ ప్రధాన అడ్డంకిగా మారింది. వివిధ కారణాలతో క్షేత్రస్థాయిలో ఏర్పడుతున్న ఇబ్బందుల ఫలితంగా భూసేకరణ ఎక్కడికక్కడ పెం డింగ్‌లో ఉంటోంది. ఫలితంగా హైవేల నిర్మాణంలో పెద్దగా పురోగతి కనిపించడం లేదుపలు హైవే ప్రాజెక్టులకు భూసేకరణ ఆలస్యం వల్ల పనులు చేపట్టేందుకు ఇబ్బంది అవుతోందని ఇప్ప టికే పలుమార్లు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పేర్కొన్నారు.అటవీశాఖ అనుమతుల జాప్యం కారణంగా సుమారు 10 ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే తాము వెంటనే ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్రంలో రూ.4,891 కోట్లతో 233 కి.మీ మేర చేపట్టిన 7 హైవే ప్రాజెక్టులను ఇప్పటికే కేంద్రం మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని భూపాలపట్నం నుంచి వరంగల్, హైదరాబాద్ మీదుగా కొడంగల్ (రావులపల్లి) వరకు ఉన్న ఎన్‌హెచ్163 హైవే పరిధిలో హైదరాబాద్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు కు ఇరువైపులా ఉన్న పర్యావరణ ఇబ్బందుల కారణంగా పనులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నా యి. ఫలితంగా నగరం నుంచి చేవెళ్ల, వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్, బీజాపూర్ వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మహారాష్ట్రలోని దౌండ్ నుంచి ఒడిశాలోని కోరాపుట్ వరకు ఉన్న ఎన్ హెచ్ 63 పరిధిలో నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల్లో 131 కి.మీ మేర హైవే విస్తరణ పనులు సాగుతున్నాయి. 554 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా..206 హెక్టార్లకు ముసాయిదా అవార్డులు సిద్ధం చేశారు. మరో 287 హెక్టార్లకు అవార్డులు సిద్ధం చేయాల్సిఉంది. ఈ సెక్షన్‌లో పలుచోట్ల భూములపై



కోర్టు కేసులు నడుస్తున్నాయి.నాగ్‌పూర్ నుంచి విజయవాడ వరకు నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే (ఎన్‌హెచ్163జీ)ను ప్రత్యేక ఎకనామిక్ కారిడార్ చేయాలనే తలంపుతో కేంద్రం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైవే పరిధిలోని ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలో సుమారు 280 కిమీ మేర గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు జరుగుతుండగా..1,394 హెక్టార్ల భూసేకరణ అవసరం కాగా..ఇప్పటివరకు 1,056 హెక్టార్ల భూసేకరణ మాత్రమే పూర్తయింది.జగిత్యాల, కరీంనగర్, వరంగల్, ఖమ్మం మధ్య ఉన్న ఎన్‌హెచ్–563పరిధిలో హైవే విస్తరణ పనుల కోసం 250 హెక్టార్ల భూసేకరణకుగాను 211 హెక్టార్ల భూసేకరణ పూర్తయింది. మిగతా భూసేకరణ కోసం అధికారులు ప్రయత్ని స్తున్నారురీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగం కోసం 1,920 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా..1,689 హెక్టార్ల భూసేకరణకు అవార్డులు చేసి ఎన్‌హెచ్ అధికా రులకు పంపించారు. ఇంకా సుమారు 12శాతం భూసేకరణ పూర్తయితే ఒకేసారి మొత్తం పనులు చేపట్టేందుకు అవకాశం లభిస్తుంది. రూ.18,772 కోట్లతో చేపట్టే ఉత్తర భాగం పనులను త్వరగా చేపట్టాలని ఇప్పటికే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఉపరితల కేంద్ర రవాణా శాఖ మంత్రి గడ్కరీని కోరారు. ఇప్పటికే పంటసాగు చేస్తున్న భూములను భూసేకరణలో భాగంగా ఇచ్చేందుకు రైతులు ఒప్పుకోవడం లేదు. కొన్ని చోట్ల పట్టాదారులు అందుబాటులో లేకపోవడం కూడా సమస్యగా మారింది. మార్కెట్‌లో ఎకరా ధర రూ.50లక్షల నుంచి రూ.4కోట్ల వరకు పలికేచోట భూసేకరణకు ప్రభుత్వం ఇచ్చే రూ.10లక్షలకు రైతులు, భూముల యజమానులు ఒప్పుకోవడం లేదు. ధర పెంచాలని కోరుతున్నారు. మరికొందరు భూములను ఇచ్చేందుకు ససేమిరా అంటూ కోర్టుల్లో కేసులు వేస్తున్నారు. మరికొందరు రైతులు మాత్రం భూసేకరణకు ఒప్పుకుంటున్నా తమకు మరోచోట అంతేస్థాయిలో భూములు కావాలని కోరుతున్నారు. ఈ నెల 5వ తేదీన రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రానున్నారు. ఈ నేపథ్యంలో భూసేకరణను వేగవంతం చేస్తూ ఆయనతో రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం లభిస్తుంది. రాష్ట్రంలో చేపడుతున్న పలు జాతీయ రహదారుల ప్రాజెక్టుల్లో భూసేకరణలో ఏర్పడిన ఇబ్బందులను తొలగించేందుకు సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. భూసేకరణలో వెనకబాటుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

## కాలుష్యం వెదజల్లుతున్న రెడీమిక్స్ ప్లాంట్

**రంగారెడ్డి మే1( వెలుతురు ):**
ఎలాంటి ప్రభుత్వ అమతి లేకుండా కాలుష్యం వెదజల్లే రెడీమిక్స్ ప్లాంట్ కొనసాగుతుంది. ఇటీవలనే పొంచి ఉన్న కాలుష్యం... రోగాల బారిన ప్రజలని లో కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పం దించి రెడ్ మిక్స్ ప్లాంట్ కు నోటీసులు జారీ చేశారు. కానీ ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో స్థానికులు రెడ్ మిక్స్ ప్లాంట్ పై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే శంషాబాద్ మండల పరిధి లోని నర్కూడ గ్రామంలో గత కొంతకాలంగా నిబంధనలకు విరుద్ధంగా రెడీమిక్స్ ప్లాంటు కొనసాగుతోంది. 111 జీవో పరిధిలో నిర్వహిస్తున్న ఈ ప్లాంట్ కారణంగా నిత్యం తీవ్రమైన కాలుష్యం వెదజల్లుతుంది.దీంతో స్థానికులు పలుసార్లు పంచాయితీ, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు తమ సమస్యను వెల్లిబుచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి ప్రచురితమైంది. దీంతో దీంతో అధికారులు స్పందించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్కూడ గ్రామపంచాయతీ కార్యదర్శి వజ్ర లింగం సదరు రెడీమిక్స్ ప్లాంటు నిర్వాహకులకు ఎంపీడీవో మున్నీ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేశారు. రెడీమిక్స్ ప్లాంట్ నిర్వహణకు ఉన్న పత్రాలు, ఇతరత్రా అనుమతులను మూడు రోజుల్లో మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని అందులో పేర్కొన్నారు.కానీ గడువు దాటినా సదరు రెడీమిక్స్ ప్లాంట్ నిర్వాహకులు ఇప్పటివరకు తమ ప్లాంట్ కు సం బంధించి ఎలాంటి అనుమతి పత్రాలు అందజేయకపోవడం విడ్డూరం. అసలు 111 జీవో పరిధిలో ఉన్న నర్కూడ గ్రామంలో రెడీ మిక్స్ ప్లాంట్ నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవు. ప్లాంటు నిర్వహణ వల్ల ప్రతినిత్యం తీవ్ర వాయు కాలుష్యం,దుమ్ముధూళి రావడంతో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కాలు ష్యం పంటల దిగుబడి పై కూడా ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటై న రెడ్ మిక్స్ ప్లాంట్ పై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. రెడీమిక్స్ ప్లాంట్ కు ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేశాం. ఈ విషయం ఇటీవల నా దృష్టికి వచ్చింది. రెడీమిక్స్ ప్లాంట్ కు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటామంటున్నారు అధికారులు.

## వేవ్స్ సమ్మిట్‌లో ఒక్కటైన తారలు

నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ –వేవ్స్ ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు అయ్యారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్,రణ్‌బీర్ కపూర్,దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టుకుంది.

చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.



# హిట్-3లో నాని నట విశ్వరూపం

### చీకటి కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం

తెలుగు ప్రేక్షకులకు ఫ్రాంఛైజీ రుచిని 'హిట్' సినిమాలు బలంగా చూపించాయి. నాని కీలక పాత్రలో 'హిట్: ది థర్డ్ కేస్'తో మూడో చిత్రం విడుదలయ్యింది. ప్రచార చిత్రాలు, ఫ్రాంఛైజీపై ఉన్న నమ్మకం ఈ సినిమాపై మరిన్ని అంచనాల్ని పెంచాయి. దర్శకుడు శైలేష్ కొలను మూడో సినిమాతో ఎలాంటి ప్రభావం చూపించాడు. క్రూరత్వం నింపుకొన్న అర్జున్ సర్కార్ అనే పోలీస్ పాత్రలో నాని నటన ఎలా ఉందన్నదే సినిమా కథ. అర్జున్ సర్కార్ (నాని) ఐపీఎస్ అధికారి. జమ్మూకశ్మీర్‌లోని హోమిసైడ్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (హిట్)లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో క్రూరమైన ఓ హత్య కేసు వెలుగులోకి వస్తుంది. అది ఎవరు చేశారో పరిశోధిస్తుండగా అచ్చం అదే తరహాలో దేశవ్యాప్తంగా 13 హత్యలు జరిగిన సంగతి వెలుగులోకి వస్తుంది. దీని వెనుక ఓ పెద్ద నెట్‌వర్క్ ఉందని అర్జున్ తెలుసుకుంటాడు. దాన్ని ఛేదించేందుకు బిహార్, గుజరాత్ తదితర ప్రాంతాలకు వెళ్తాడు. ఆ కేస్ కొలిక్కి వచ్చేలోపు అర్జున్ విశాఖకి బదిలీ అవుతాడు. అక్కడికి వచ్చాక కూడా ఈ కేస్‌ని ఛేదించేందుకు ఏం చేశాడు? వరుసగా జరుగుతున్న ఈ హత్యల వెనుక దాగిన చీకటి కోణాలేమిటి?వాటిని చేయిస్తున్నది ఎవరు? ఆయనకీ మృదుల (శ్రీనిధి)కీ మధ్య ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై ఆవిష్కరించారు. ఫ్రాంఛైజీ వచ్చిన తొలి రెండు 'హిట్' సినిమాల్లో పరిశోధనాత్మక కోణమే ఎక్కువ.

మూడో కేసుగా రాసుకున్న ఈ కథలో నేర పరిశోధనతో పాటు–, ఓ చీకటి ప్రపంచాన్నీ ఆవిష్కరించాడు దర్శకుడు. భయపెట్టే ఆ ప్రపంచంలోకి హీరో వెళ్లడం, తను అనుకున్న లక్ష్యాన్ని ఛేదించడం ఇందులో కీలకం. అయితే, ఆ చీకటి ప్రపంచాన్ని చూపించిన విధానంలోనే సమస్యలున్నాయి. నాని సినిమాలో అలాంటి ప్రపంచాన్ని చూడటం కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. సమాజంలో హింసాత్మక ఆలోచనల్ని మరింతగా ప్రేరేపించినట్టుగా ఉండే ఈ చీకటి కోణం, రక్తం ఏరులై పారే సన్నివేశాలు సున్నిత మనస్తత్వమున్న ప్రేక్షకులకు మింగుడు పడవు. నిజంగా మన చుట్టూ ఉన్న మనుషులకి ఇలాంటి ఆలోచనలు వస్తే ఏమిటనే భయాన్ని పెంచుతుందీ చిత్రం. పలు హాలీవుడ్ చిత్రాల్ని గుర్తు చేసే ఈ కథ, నేపథ్యం... ఓ మంచి క్రైమ్ థ్రిల్లర్ అనుభూతినైతే పంచుతుంది. కథ, కథనాలు చాలావరకూ ఊహకు తగ్గట్టుగా సాగినా నాని నటన, ఆయన పోషించిన అర్జున్ సర్కార్ పాత్ర సినిమాని నిలబెడతాయి. సీటీకే ప్రపంచం ఒకటి ఉందని హీరో కనిపెట్టే సన్నివేశాలు సినిమాకి కీలకం. పద్మవ్యూహంలాంటి ఆ ప్రపంచంలోకి హీరో అడుగు పెట్టడం, అక్కడ చేసే పోరాటం ద్వితీయార్ధంలో కీలకం. ఓ గేమ్ తరహాలో సాగే యాక్షన్ ఘట్టాలు సినిమాకి హైలైట్. నాని తనలోని పతాక స్థాయి నటనను ఆవిష్కరించాడు. చాలాసార్లు నాని వన్ మ్యాన్ షో చేశాడు. అర్జున్ సర్కార్ పాత్రలో ఆయన ఒదిగిన తీరు, గాఢతతో కూడిన ఆయన నటన, పోరాట ఘట్టాలు ఈ సినిమాకి హైలైట్. కథానాయిక శ్రీనిధి శెట్టి పాత్రలోనూ బలం ఉంది. ప్రతినాయకుడిగా ప్రతీక్ బబ్బర్ నటన మెప్పించినా, విలనిజం హీరోకి సవాల్ విసిరేలా ఉండదు. సముద్రఖని, కోమలి ప్రసాద్ అలవాటైన పాత్రల్లోనే కనిపిస్తారు. పతాక సన్నివేశాల్లో పలువురు నటుల మెరుపులు సినిమాకి ప్రధాన ఆకర్షణ.




## శ్రీవిష్ణు సింగిల్ మూవీ డైలాగ్‌ల వివాదం

**మంచువిష్ణుకు క్షమాపణలు చెప్పిన శ్రీవిష్ణు**

టాలీవుడ్ యంగ్ హీరో శ్రీవిష్ణు హ్యాట్రిక్ హిట్స్ తో దూసుకెళ్తున్నాడు. సినిమా సినిమాలు తన మార్కెట్ పరిధి పెంచుతుంటూ తనకంటూ మినిమం గ్యారెంటీ మార్కెట్ ఉండేలా చేసుకున్నాడు. ఈ యంగ్ హీరో నటించిన లేటెస్ట్ సినిమా సింగిల్. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద సమర్పణలో డైరెక్టర్ కార్తిక్ రాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో హాట్ బ్యూటీ కేతికా శర్మ, లవ్ టుడే భామ ఇవానా హీరోయిన్లుగా నటిస్తున్నారు. వేసవి కానుకగా మే 9న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. అందులో భాగంగా ఇటీవల ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు. అయితే ట్రైలర్ లో మంచు విష్ణు నటించిన కన్నప్ప సినిమాలోని శివయ్యా డైలాగ్ ను అలాగే మంచు కురిసి పోవడం వంటి కొన్ని డైలాగ్స్ ఇప్పుడు పలు వివాదాలకు కారణం అయ్యాయి. శ్రీ విష్ణు చెప్పిన ఈ డైలాగ్స్ కు కన్నప్ప టీమ్ నొచ్చుకోవడంతో వారికీ క్షమాపణలు చెప్తూ శ్రీ విష్ణు మాట్లాడుతూ మా సింగిల్' మూవీ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వచింది. అయితే ట్రైలర్‌లోని కొన్ని డైలాగ్స్ కు 'కన్నప్ప' టీమ్ హర్ట్ అయిందని తెలిసింది. తెలిసిన వెంటనే ఈ వీడియో చేస్తున్నాం. ఆ డైలాగ్స్ ఉద్దేశపూర్వంగా చేసినవి కాదు, అది తప్పుగా కన్వే అయింది. వెంటనే మేము ఆ సన్నివేశాలను సినిమాలో నుండి తొలగించాం.చిరు, బాలయ్య, వెంకటేష్, అల్లు అరవింద్ గారి రిఫరెన్స్ లను పాజిటివ్ గా తీసుకున్నాం. ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే సారీ. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకుంటాం. మేమంతా ఓ కుటుంబంలా ఉంటాం. ఒకరిని ఒకరం బాధపెట్టుకోవాలనే ఉద్దేశం నాకు లేదని వీడియో రిలీజ్ చేసాడు శ్రీ విష్ణు.



## సినిమాల కోసం ఆస్తులు అమ్ముకున్నాం

### మూవీ డిజిస్టర్‌పై రకుల్ భర్త జాకీ భగ్నాని ఆవేదన

టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో అవకాశాలు తగ్గాక బాలీవుడ్ చెక్కేసింది. అక్కడ ఆడపాదడపా సినిమాలు చేస్తూ తన స్నేహితుడు జాకీ భగ్నానిని వివాహం చేసుకుంది. పెళ్లయ్యాక కూడా వీరి రాత మారడం లేదు. రకుల్ నటిగా మంచి అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతుంది. అలానే రకుల్ ప్రీత్ సింగ్ భర్త అయిన జాకీ నిర్మాతగా రాణించలేకపోతున్నారు. ఆయన బాలీవుడ్ అగ్ర నటులు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలలో 'బడే మియా ఛోటే మియా' అనే భారీ బడ్జెట్ చిత్రం నిర్మించారు. గత ఏడాది వేసవిలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. అయితే ఈ మూవీ వైఫల్యంపై తాజాగా జాకీ స్పందించారు. ఈ చిత్రం వలన తాము ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, సినిమా కోసం ఆస్తులు సైతం తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని జాకీ స్పష్టం చేశారు. ఇది నాకు జీవితంలో ముఖ్యమైన గుణపాఠం నేర్పింది. ఒక ప్రాజెక్ట్‌ని



భారీ స్థాయిలో నిర్మిస్తే సరిపోదని, మూవీ రిలీజ్ అయ్యాక అర్థమైంది. మా కథతో ప్రేక్షకులు ఎందుకు కనెక్ట్ కాలేకపోయారనే దానిపై ఒక్కసారి విశ్లేషించుకోవాలి. ప్రేక్షకుల నిర్ణయం సరైనదే కావచ్చు, వారిని తప్పు పట్టకుండా దీనిని ఒక పాఠంగా స్వీకరించి భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు– జరగకుండా జాగ్రత్త పడాలి అని జాకీ అన్నారు. ఇక ఈ మూవీ కలెక్షన్స్ గురించి మాట్లాడిన ఆయన మేము పెట్టిన పెట్టు–బడిలో 50 శాతం తక్కువే వసూళ్లు వచ్చాయి. ఈ విషయాలు చెప్పడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు కాని, లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతో చిత్రం తీసాం.కాని అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయాం అని జాకీ భగ్నానీ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఎంటర్–టైనర్‌గా 'బడే మియా ఛోటే మియా' తెరకెక్కగా, ఇందులో పృథ్వీరాజ్ సుకుమారన్, మానుషి చిల్లర్, అలయ ఎఫ్, సోనాక్షి సిన్హా వంటి తారలు కీలక పాత్రలు పోషించారు.

## ఆచితూచి అడుగులేస్తున్న విశ్వక్‌సేన్



టాలీవుడ్ యంగ్ హీరోలలో మాస్ క దాస్ విశ్వక్ సేన్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. లైలా డిజాస్టర్ తో కాస్త డిస్పాయింట్ అయిన విశ్వక్ సేన్ ఇప్పుడు చేయబోయే సినిమాల పట్ల ఆచి తూచి అడుగులు వేస్తున్నాడు. ఈ సారి ఎలాగైనా సూపర్ హిట్ కొట్టాలని కసితో ఉన్నాడు విశ్వక్ సేన్. బూతు, వల్గారిటీ లేకుండా ఫ్యామిలీ ఆడియెన్స్ ను దృష్టిలో పెట్టు–కుని సినిమాలు చేస్తున్నాడు విశ్వక్. అందులో భాగంగా జాతి రత్నాలు దర్శకుడు కెవి అనుదీప్ తో ఫంకీ అనే చేస్తున్నాడు. సితార ఎం–టె–÷–టంల్గ÷న్మెట్స్ బ్యానర్ పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమాతో పాటు మరి కొన్ని కథలు వింటున్న విశ్వక్ సేన్ మరో సినిమాను కూడా లాక్ చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమాకు కల్ట్ అనే –టైటిల్ కూడా రిజిస్టర్ చేసినట్టు సమాచారం. దర్శకుడు తదితర వివరాలు ఏవి తెలియలేదు కానీ ఈ సినిమాను మాజీ మంత్రి శ్రీనివాస యాదవ్ తనయిడు నిర్మిస్తున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబందించి ప్రీ ప్రొడక్షన్ వర్క్ పనులు చక చక జరుగుతున్నాయట. మిగిలిన వివరాలను త్వరలో అధికారకంగా ప్రకటించనున్నారు.

## చిక్కుల్లో విజయ్ దేవరకొండ..! రౌడీ హీరోపై కేసు నమోదు చేసిన పోలీసులు..!

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ చిక్కుల్లో పడ్డారు. ఆయనపై హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. న్యాయవాది కిషన్ చౌహాన్ ఫిర్యాదు మేరకు కేసు ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. రెట్రో ఈవెంట్లో ఆదివాసులను అవమానించారని కిషన్ చౌహాన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆరోపించారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేరస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. తమిళ నటుడు సూర్యా నటించిన రెట్రో మూవీ ప్రమోషన్ ఈవెంట్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో హీరో సూర్య, హీరోయిన పూజాహెగ్డే పాల్గొన్నారు. జ్యోతిక, కార్తికేయన్ సంతానం కలిసి నిర్మించిన పాన్ ఇండియా చిత్రాన్ని కార్తీక సుబ్బరాజు దర్శకత్వం వహించారు. ప్రతిష్టాత్మక సితార ఎంటర్‌టైన్‌మెంట్ ఈ మూవీని తెలుగులో విడుదల చేసింది. ఈ మూవీ గురువారం విడుదలైంది. ఈ మూవీ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ, నిర్మాత నాగవంశీతో పాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. విజయ్ దేవరకొండ ప్రస్తుతం కింగ్‌డమ్ మూవీలో నటిస్తున్నాడు. ఈ మూవీలో విజయ్‌కి జోడీగా యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ మూవీని గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించగా.. ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకు రానున్నది.

# రైతులను వెంటాడుతున్న వానగండం


- పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలు
- భూపాలపల్లి, ఖమ్మం జిల్లాల్లో మామిడి, బొప్పాయికి నష్టం



**వరంగల్,మే1( వెలుతురు):**
చెడగొట్టు వాన రైతులను వెంటాడుతోంది. ఇటీవల పలు జిల్లాలో కురుస్తున్న వడళ్ల వానకు రైతులు ఆగమాగం అవుతున్నారు. రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మామిడి పంటలు వానలకు దెబ్బతిన్నాయి. భూపాల్‌పల్లి జిల్లాలో పలు మండలాల్లో అకాల వర్షం మామిడి పంటను దెబ్బతీసింది. ఈదురుగాలుతో రాళ్లు పడడంతో చేతికొచ్చిన వడ్లు పొలంలోనే రాలిపోయాయి. చాలాచోట్ల కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. వరితో పాటు మక్కజొన్న, మామిడి, కూరగాయల పంటలు కూడా దెబ్బతిన్నాయి. మామిడి తోటల్లోని మామిడి కాయలు నేలరాలాయి. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్నారు. అయితే తమకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని మామిడి రైతులు కోరుతున్నారు. ఖమ్మం జిల్లాలో పలుచోట్ల అకాల వర్షాలతో బొప్పాయి పంటలు దెబ్బతిన్నాయి. వర్షాలకు పంట నేలకూలింది. దాదాపు పది లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. కారేపల్లి మండలంలో ఇలా పంటలు దెబ్బతిన్నాయి. అలాగే పలు జిల్లాల్లో అక్కడక్కడా మరోమారు అకాల వర్షాలు అన్నదాతను అతలాకుతలం చేశాయి. ఇప్పటికే కురిసిన భారీ వడగళ్ల వాన రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. మళ్లీ బుధవారం సాయంత్రం పలు జిల్లాలోని చాలా ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు చాలా వడగళ్లు పడ్డాయి. పంటలు దెబ్బతినగా, కోసి ఆరబోసిన వడ్లు మరోసారి తడిశాయి. జిల్లాలోని ఆయా గ్రామాల్లో కోసి కొనుగోలు సెంటర్లు, రోడ్లపై ఆరబోసిన వడ్లు వరదల్లో కొట్టుకుపోయాయి.

# కార్మికుల రెక్కల కష్టం జాతి సంపద

## - కెటిఆర్ మేడే శుభాకాంక్షలు



**హైదరాబాద్,మే1( వెలుతురు):**
కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తున్నదని, వారి త్యాగం వెలకట్టలేనిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కార్మికుల త్యాగాలకు నివాళిగా, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని చెప్పారు. మేడే సందర్భంగా కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మేడే స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచిందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక మేడే శుభాకాంక్షలు. మీ రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తుంది, మీ త్యాగం వెలకట్టలేనిది. చారిత్రాత్మక మేడే స్ఫూర్తితో, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచింది. సింగరేణి శ్రామికులకు బోనస్‌లు, ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలతో గౌరవించాం. టీ-స్ఆర్టీసీ కార్మికులకు జీత భత్యాల పెంపు, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతో భరోసా కల్పించాం. ఆటో డ్రైవర్లు, అసంఘటిత కార్మికులకు ఆర్థిక సహాయం, సంక్షేమ బోర్డులతో అండగా నిలిచాం. తెలంగాణను పారిశ్రామిక ఆదర్శంగా నిలబెట్టి, లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించాం. మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు, భద్రత కల్పించి సాధికారతను పెంచాం. కార్మికుల త్యాగాలకు నివాళిగా, మీ హక్కుల కోసం నిరంతరం పోరాడతాం. ఈ మేడే స్ఫూర్తితో కార్మిక ఐక్యత, సమానత్వం కోసం కలిసి నడుద్దాం!' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# పాతపద్ధతిలో విఐపి బ్రేక దర్శనాలు

**తిరుమల,మే1( వెలుతురు):**



తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాల కొత్త షెడ్యూల్ గురువారం నుంచి అమల్లోకి వచ్చింది. గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉదయం 5.30 గంటలకు మొదలై ఉదయం 11 గంటలకు ముగిసేవి. అయితే రాత్రి వేళల్లో కంపార్టుమెంట్లలో వేచి ఉండే భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించాలనే ఉద్దేశంతో గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను ఉదయం 10 గంటలకు మార్చారు. అయినప్పటికీ జనరల్ బ్రేక్ దర్శన భక్తులకు మాత్రం ఉదయం 8 గంటల నుంచి 10 గంటలోపు దర్శనం చేయిస్తున్నారు. ఇక, రెండవ నైవేద్యం గంట.. అంటే ఉదయం 10 గంటల తర్వాత ప్రొటోకాల్, రెఫరల్, శ్రీవాణి, ఉద్యోగులకు దర్శనం చేయిస్తున్నారు. దాదాపు మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ బ్రేక్ దర్శనాలు నడుస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటైన ధర్మకర్తల మండలి తిరిగి బ్రేక్ దర్శనాల్లో పూర్వపు విధానాన్ని అమలుచేయాలని తీర్మానించింది. ఇందులో భాగంగా గురువారం నుంచి తిరిగి పాత పద్ధతిలో బ్రేక్ దర్శనాలను ప్రవేశపెట్టేందుకు టీటీడీ సిద్ధమైంది. ప్రొటోకాల్, రిఫరెల్, జనరల్ బ్రేక్ దర్శనాలను ఉదయం 7.30 గంటల లోపు పూర్తి చేసి తర్వాత వీలైనంత మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించి తిరిగి 10.15 గంటల నుంచి 11.30 గంటలలోపు శ్రీవాణి, టీటీడీ ప్రస్తుత, రి-టైర్డ్ ఉద్యోగులకు దర్శనం కల్పించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇక సిఫారసు లేఖలపై బ్రేక్ దర్శనాలనూ గురువారం నుంచి రద్దు చేసిన క్రమంలో ఉదయం గంట, మధ్యాహ్నం గంటన్నర అదనంగా సామాన్య భక్తులకు దర్శన సమయం లభించనుంది.

# మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం

## విదేశాలకు పారిపోతుండగా రాజ్ కసిరెడ్డి పిఎ దిలీప్ అరెస్ట్

**విజయవాడ,మే1( వెలుతురు):**
ఏపీ మద్యం కుంభకోణం కేసు దర్యాప్తును సిట్ అధికారులు ముమ్మరం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డితోపాటు మరో ఇద్దరిని ఇప్పటికే అరెస్టు చేశారు. వారంతా ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. తాజాగా రాజ్ కసిరెడ్డి పీఏ పైలా దిలీప్‌ను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.ఏపీ మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి పీఏ పైలా దిలీప్‌ను చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. చెన్నై నుంచి విదేశాలకు పరారయ్యేందుకు ప్రయత్నిస్తుండగా.. దిలీప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దిలీప్‌ను రాత్రికి విజయవాడకు తీసుకొచ్చే అవకాశం ఉంది. రాజ్ కసిరెడ్డి పీఏ వద్ద కీలక ఆధారాలు ఉన్నట్లు- సిట్ బృందాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో ఏపీ మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తును సిట్ అధికారులు ముమ్మరం చేశారు. ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డితో పాటు మరో కొందరిని ఇప్పటికే అరెస్టు చేశారు. అయితే గత కొన్ని రోజులుగా పోలీసుల ఎదుట హాజరుకాకుండా.. రాజ్ కసిరెడ్డి పీఏ పైలా దిలీప్ తప్పించుకొని తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో ఫోన్ లొకేషన్ ద్వారా అతడి కదలికలపై సిట్ బృందం నిఘా పెట్టింది. గురువారం చెన్నై ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు- గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మద్యం కుంభకోణానికి సంబంధించిన కీలక సమాచారం దిలీప్ వద్ద ఉన్నట్లు- సిట్ బృందం భావిస్తోంది. గత కొన్ని రోజులుగా పోలీసుల ఎదుట హాజరుకాకుండా దిలీప్ తప్పించుకొని తిరుగు తున్నాడు.



గురువారం దుబాయ్‌కి పారిపోయేందుకు చెన్నై ఎయిర్‌పోర్టుకు చేరుకున్న దిలీప్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఫోన్ లొకేషన్ ద్వారా అతడి కదలికలపై నిఘా పెట్టిన సిట్ బృందం.. చెన్నై ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు గుర్తించి అక్కడ అదుపులోకి తీసుకున్నారు. ఇవాళ సాయంత్రం విజయవాడకు తీసుకొచ్చే అవకాశం ఉంది. మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కెసిరెడ్డిని సీఐడీ కస్టడీకి అప్పగించేందుకు విజయవాడ కోర్టు అనుమతిచ్చింది. రేపటి నుంచి వారం రోజుల పాటు- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అతడిని విచారించేందుకు అంగీకరించింది. ఈ కేసులో కీలకంగా ఉన్న కసిరెడ్డిని విచారించేందుకు 10 రోజుల కస్టడీకి అప్పగించాలని సీఐడీ పిటిషన్ దాఖలు చేయగా.. వారం రోజులకు న్యాయస్థానం అనుమతిచ్చింది.

# తెలుగు చిత్రసీమ ఊపిరి పీల్చుకుంది

## హిట్-3 టీమ్‌ను అభినందించిన దిల్‌రాజ్

**హైదరాబాద్,మే1( వెలుతురు):**
'హిట్ 3'తతో తెలుగు చిత్రపరిశ్రమ మళ్లీ ఊపిరి పీల్చుకుందని నిర్మాత దిల్ రాజు (ఉ శిష) అన్నారు. ఈ సినిమా విజయంలో భాగంగా చిత్రబృందం తాజాగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన పాల్గొన్నారు. టీమ్‌ను అభినందించారు. ఇది మరెంతగానో విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. తెలుగు చిత్రపరిశ్రమ ఈరోజు మళ్లీ ఊపిరి పీల్చుకుంది. గత నెలలో ఎన్నో చిత్రాలు విడుదలయ్యాయి. కానీ, ప్రేక్షకులు మాత్రం థియేటర్లకు అంతగా రాలేదు. సరైన చిత్రాలు లేక రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలాచోట్ల గత నెలలో సింగిల్ స్క్రీన్ థియేటర్లు మూత పడ్డాయి. అలాంటి సమయంలో చిత్ర పరిశ్రమ మొత్తం 'హిట్ 3'పై నమ్మకం పెట్టు-కుంది. మూడు రోజుల క్రితం ఆన్‌లైన్ బుకింగ్స్ చూసి మేము ఎంతో ఆనందపడ్డాం. సినిమా చూసిన ప్రేక్షకులందరూ ఒకటే మాట చెబుతున్నారు. చివరి అరగంట అదిరిపోయిందంటు-న్నారు. కం-టె-ంట్ కొత్తగా ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని మరోసారి నిరూపితమైంది. ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా కొత్త ఆలోచనలతో సినిమాలు తీసే బాధ్యత ఇకపై మాపై కూడా ఉందని దిల్ రాజు అన్నారు. తమ ప్రయాణం



ఇప్పుడే మొదలైందని.. రానున్న రోజుల్లో తమ సినిమా మరెంతగానో ప్రేక్షకులకు చేరువ అవుతుందని నాని అన్నారు. తమ టీ-మ్‌ను అభినందిస్తూ చిత్రపరిశ్రమకు చెందిన వారి నుంచి ఎన్నో సందేశాలు వచ్చాయన్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా యూఎస్ వెళ్తున్నానని రాగానే సెలబ్రేషన్స్ మొదలుపెడతామని చెప్పారు. ఈ సినిమాతో తనెంటో శైలేశ్ మరోసారి నిరూపించుకున్నారని నాని చెప్పారు. హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందిన చిత్రమే 'హిట్ 3'. ఇందులో నాని, శ్రీనిధి శెట్టి జంటగా నటించారు. అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో నాని నటన సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

## జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో ఓటర్ అనుసంధానం

**న్యూఢిల్లీ,మే1( వెలుతురు):**
ఓటర్ల జాబితాను నవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాను జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో అనుసంధానం చేయనున్నట్లు ఇసి గురువారం ప్రకటించింది. ఓటర్ల జాబితాలో పవిత్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత రిజిస్ట్రార్ జనరల్ నుండి ఎలక్ట్రానిక్‌గా ఎప్పటికప్పుడు మరణ నమోదు డేటాను సేకరించి, ఓటర్ల జాబితాను నవీకరిస్తామని వెల్లడించింది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు మరణాల గురించి సకాలంలో సమాచారం అందుకుంటారని, మరణించిన వారి బంధువుల నుండి అభ్యర్థన వచ్చే వరకు వేచి చూడకుండా బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధృవీకరించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది. 1960 ఓటర్ల నమోదు నిబంధనలు, 1969 జనన మరణాల నమోదు చట్టం ప్రకారం ఇటు-వంటి సేకరించే అధికారం ఇసికి ఉంది. ఓటరు సమాచార స్లిప్‌లను ఓటర్లకు నచ్చేలా మార్చేందుకు కొత్త డిజైన్‌లను రూపొందించాలని కూడా నిర్ణయించినట్లు- తెలిపింది. ఓటర్ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్‌లను మరింత స్పష్టంగా కనిపించేలా ఫాంట్ సైజ్‌ను పెంచనున్నామని,




దీంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్‌ను సులభంగా గుర్తించవచ్చని, పోలింగ్ అధికారులు ఓటర్ల జాబితాలో వారి పేర్లను సమర్థవంతంగా గుర్తించవచ్చని పేర్కొంది. ఎన్నికల నిబంధనలు-1960, జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది. ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు- తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు- అటు- పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలుంటు-ంది. దీంతోపాటు- బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది.

# తెలుగులో రాసిన వారికి మార్కులెలా కేటాయించారు

## టీజీపీఎస్సీని ప్రశ్నించిన న్యాయస్థానం

**హైదరాబాద్,మే1( వెలుతురు):**
తెలుగులో జవాబులు రాసిన వాళ్లకు మార్కులు ఏవిధంగా కేటాయించారని టీజీపీఎస్సీని న్యాయస్థానం ప్రశ్నించింది. ఆయా సబ్జెక్టుల నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు కేటాయించారని సర్వీస్ కమిషన్ తరఫున లాయర్ తెలిపారు. ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరగగా గురువారం మరోమారు హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నామవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని, ఇక్కడమాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. 'ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలన్నారు.

మెయిన్స్ మూల్యాంకనంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలని టీ-జీపీఎస్సీని ఆదేశించారు. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ పలువురు అభ్యర్థులు దాఖలుచేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టు మరోసారి విచారణ చేపట్టింది. మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోసారి మూల్యాంకనం చేసేలా టీజీపీఎస్సీని ఆదేశించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. కొంతమంది అభ్యర్థులు మెయిన్స్ ఫలితాలపై అపోహపడుతున్నారని కోర్టుకు తెలిపారు. నిపుణుల పర్యవేక్షణలోనే మూల్యాంకనం జరిగిందని వివరించారు.


# మధ్యప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదం

- వాహనం అదపుతప్ప బోల్తా..నలుగురు మృతి

**భోపాల్,మే1( వెలుతురు):**
మధ్యప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివపురి జిల్లా రిజోడా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గుణ జిల్లాలోని మావాన్‌లో ఓ వివాహ కార్యక్రమానికి వెళ్లి...తిరుగు ప్రయాణంలో భదౌరా పట్టణానికి సమీపంలోకి రాగానే రోడ్డుపై పశువులను తప్పించబోయే క్రమంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరిని మెరుగైన వైద్యం కోసం భోపాల్ తరలించారు. మృతదేహాలను శవపరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లారు. మృతులను గోవింద రఘువంశీ (28), సోనూ రఘువంశీ (35), వీరు కుశ్వాష్ (24), హితేశ్ బైరాగి (24)గా గుర్తించారు. వీరంతా రిజోడాకు చెందిన వారిగా మైనా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి గోపాల్ చౌబే తెలిపారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు- వెల్లడించారు.

# ఆర్టీసీ బస్సు బోల్తా


## - ఒకరు మృతి



**ఆదిలాబాద్,మే1( వెలుతురు):**
ఇచ్చోడ మండలం కోకస్‌మన్నూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. జాతీయ రహదారిపై ఆటోను ఢీకొట్టి ఆర్టిసి బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. 20 మంది గాయపడ్డారు. పశువులను తప్పించబోయి ఆటోను ఢీకొని బస్సు బోల్తా పడింది. గాయపడిన వారిని ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనలో నాలుగు పశువులు కూడా మృత్యువాతపడ్డాయి.

# విద్యుత్ షాక్‌తో తల్లీకొడుకుల మృతి

**నాగర్ కర్నూలు,మే1( వెలుతురు):**
నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం తుమ్మల సుగురు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. విద్యుదాఘాతానికి గురై తల్లి, కొడుకు మృతి చెందారు. సుగురు గ్రామంలో పిండి గిర్ని పనిలో నిమగ్నమై ఉండగా కొడుకు శ్రీకాంత్ (15)కు విద్యుత్ షాక్ తో విలవిలాడుతుండగా తల్లి జయమ్మ (40) రక్షించడానికి ప్రయత్నించింది. ఇద్దరు విద్యుత్ షాక్ తో మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com